నిధులు రావు...
ఇక్కట్లు తీరవు 4

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

రోడ్డు
మరమ్మతులు
చేపట్టండి 6

సూర్యాపేట | ఆదివారం | 21-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 147 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# భారీ వర్షాలు, గోదావరి వరదలపై సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్ బ్యూరో జూలై 20** ( నిజం చెపుతాం న్యూస్ )
ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా జిల్లాల కలెక్టర్లు, ములుగు కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడుతూ గోదావరి వరద పరిస్థితి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకున్న మంత్రి సీతక్క వరదల పట్ల అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలిపారు.
గోదావరి సమీప గ్రామాలు, లోతట్టు ప్రాంతాల్లో అధికారులను అందుబాటులో ఉండ లని అదేశించారు. వాగులు ఉప్పేంగే ప్రాంతాల్లో పోలీసుల నిఘా వుంచాలనీ అన్నారు.
గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. అధిక వర్షపాతం ఉన్న జిల్లా కేంద్రాలలో ఇప్పటికే కంట్రోల్ రూం, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన చేసిందని వారు తెలిపారు.

# రాజీవ్‌గాంధీ సివిల్స్ "అభయహస్తం"

- సివిల్స్ చదుకునే వారి కోసం చేయూత

- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, జూలై 20** (( నిజం చెపుతాం న్యూస్ )
తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రంఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలనుభర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్‌వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు.



# నిరుద్యోగ భృతిపై మోసం

- జాబ్ క్యాలెండర్ ఊసే లేదు..
- యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 20 జూలై 20**( నిజం చెపుతాం న్యూస్ )
నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

హైదరాబాద్, జూలై 20 : ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.

# విస్తారంగా వర్షాలు

- భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం



**హైదరాబాద్, జూలై20 : జూలై 20** ( నిజం చెపుతాం న్యూస్ )
పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది.వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి, జరుగుతోంది
- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్, జూలై 20**( నిజం చెపుతాం న్యూస్ )
మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలనునెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

## 75వ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,జులై20 (నిజంచెపుతాం):
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ
తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో శనివారం75వ వన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు.ఇంటింట మొక్కలు పెంచుదాం..ఊరంతా పచ్చదనం నింపుదాము అనే నినాదంతో విద్యార్థులతో కలిసి ర్యాలిగా వెళ్ళారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్,కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్,బండమీది మల్లేష్,కొయ్యడ సైదులు,ఉబ్బు వెంకటయ్య,తాడూరి పరమేష్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,అంతటి బాలరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి సరోజిని,ఎస్ఎంసీ చైర్మన్ చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## స్కిం వర్కల సమస్యలకు వెంటనే పరిష్కరించాలి




సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ రెడ్డి
మిర్యాలగూడ ప్రతినిధి జులై 20(నిజం చెపుతామ్)
స్కిం వర్కల సమస్యలను పరిష్కరించాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి కోరారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో స్కీం వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీమ్ వర్కలు అయిన అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వివోఏ, ఆర్ పి లు, జాతీయ ఆరోగ్య కార్యకర్తలు సమస్యలను పరిష్కరించాలన్నారు ఎన్నో ఏళ్లుగా కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పనికి తగ్గ వేతనం అందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో స్కీం వర్కర్లు చేసిన సమ్మె కాలపు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాల న్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆయా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జరగబోయే అసెంబ్లీ లోక్సభ సమావేశాలలో స్కీం వర్కర్ల కార్మికుల సమస్యలను చర్చించి బడ్జెట్లో నిధులు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు భవాండ్ల పాండు, అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్, బ్రహ్మచారి, బాషా, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలు



పాల్గొన్న నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు
సంస్థాన్ నారాయణపురం జూలై 20 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం స్థానిక చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నె ప్రభాకర్ మునుగోడు నియోజకవర్గంలో చేసిన వివిధ అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,వడ్డేపల్లి రాములు,రాసాల వెంకటేశం,ఉప్పల అంజయ్య,సికిలమెట్ల ప్రభాకర్, రాచకొండ గిరి,చిలువేరు సైదులు,గుండమల్ల సతీష్,మందుగుల సాయికిరణ్,చిలువేరు మురళి,వినుకొండ శ్రీను,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎస్.శోభారాణి




చౌటుప్పల్,జులై20 (నిజంచెపుతాం):
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎస్.శోభారాణి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని చెట్లను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వలన జరుగు విపత్తుల దృష్యా ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకొనుటకు గానుగ్రామాలలో పర్యటించి శానిటైజర్ చేయుట,వాటర్ పైపులు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని మరియు బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్ స్టాక్స్ అందుబాటులో ఉండే విధంగా క్లోరినేషన్ చేయించాలని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కె.ప్రమోద్ కుమార్,మండల పరిషత్తు అభివృద్ధి అధికారి,కే. నరసింహారావు,మండల పంచాయతీ అధికారి,ఏఈఓ, ఏపీవో,ఈసీ,పంచాయతీ కార్యదర్శిమరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి



నాగరాజు డిమాండ్
ఆలేరు జులై 20 (నిజం చెపుతాం)
రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు 8214.57 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు గత ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజులు చెల్లించకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని విమర్శించారు.ఏడాదికి నాలుగు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ల కోసం మూడు వేల కోట్లు అవసరం అవుతున్నాయని,2019 నుండి ఇప్పటివరకు బకాయిలు పేరుకుపోయాయని విమర్శించారు.గత ప్రభుత్వాలను విమర్శించడం తప్ప నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్న ఫీజు బకాయిలు విడుదల చేయడంలేదన్నారు.కు అన్నారు.రాష్ట్రంలో 80 శాతం మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని అన్నారు.సర్టిఫికెట్ కోసం కాలేజీలోకి వెళ్తే ఫీజులు కట్టమని కళాశాల యజమాన్యాలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారూ.కావున సర్టిఫికెట్ లేక క్యాటరింగ్ బాయ్స్ గా పట్నంలో పని చేసుకుంటూ తల్లిదండ్రులకు మొహం చూపించలేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు,కావున ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను వారి భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మామిడాల మహేష్,ఎం.ప్రవీణ్,ఎం మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి
సంస్థాన్ నారాయణ పురం జూలై20(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంనికీ చెందిన అమన్ భార్య జరీనా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి మృతురాలికి సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారూ.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మందుగుల బాలకృష్ణ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,ఉప్పరగొని యాదయ్య, రత్తిపెల్లి యాదయ్య,అందే యాదయ్య,ఉప్పల రాజయ్య,భూపని బలరాం, రాచకొండ రమేష్ బాబు,ఎండి రహీం షరీఫ్,చిలుకూరి శీను,ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు,సింగం కృష్ణ,కడారి శంకరయ్య,అబ్బు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



ఆలేరు జులై 20 (నిజం చెపుతాం)
నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇందిరాపార్కు వద్ద జరుగుతున్న నిరసన దీక్ష కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం నుండి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ మరియు బీజేవైఎం నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చిందని ఆ హామీలు అన్ని వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతుల రాజ్యంలో రుణమాఫీ సంబరాలు



మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్
సంస్థాన్ నారాయణపురం,జులై20 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం రైతులకు 2 రెండు లక్షల రుణమాఫీతో రైతుల రాజ్యంలో సంబరాలు చేసుకుంటున్నారని చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రైతంగానికి ఒకే సమయంలో రుణమాఫీ 2 రెండు లక్షలు మాఫీ చేసిందని ప్రజల కోసం నిరంతరం రైతుల పక్షపాతిగా రైతు రాజ్యాన్ని నిర్మిస్తూ నేడు రైతులకు ఋణ విముక్తి కల్పించి రైతుల బాగు కోసం పనిచేస్తుందని తెలియజేశారు.భారతదేశంలో మొట్టమొదటిసారిగా 2 రెండు లక్షల రుణమాఫీ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.రుణమాఫీ చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖకు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 20(నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మత్స్యకారుల సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కు మెమోరాండం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు చెక్క వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెమైన వెంకటేశం,బిసి రాష్ట్ర నాయకులు బోలాగని సత్యనారాయణ,కళ్లెం కృష్ణ,జిల్లా మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ..మత్స్య కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మత్స్య చేతివలలు ఉచితంగా ఇవ్వాలని, వాహనాలు ఇచ్చి ఆదుకోవాలని చెరువు కుంటలు పూడికలు,మట్టి చెరువులను పెద్దగా చేయలని నూతన సొసైటీ సభ్యత్వం చేపియాలని ప్రభుత్వా ఉచిత చేప పిల్లలు ఇవ్వాలని కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సంఘాల సభ్యులు చనిపోతే 20 లక్షల భీమా, ప్రమాద భీమా పాలసీ, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య జిల్లా అధ్యక్షులు ఈగల లింగం,సింగర్తి శంకర్,పుల్లూరి పద్మ,తుమ్మల జ్యోతి,సోమేశ్వరి అంజయ్య,మల్లేష్ పాల్గొన్నారు.

## ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్నేషనల్ మూన్ డే



చౌటుప్పల్,జులై20 (నిజంచెపుతాం):
1969 జులై 20న జాబిల్లిపై పరిశోధనలో భాగంగా మొట్టమొదట మానవులు జాబిల్లి (చందమామ)పై అడుగుపెట్టిన నీల్ ఆర్మ్స్ట్రాంగ్, హెడ్విన్ బస్ ఆల్డ్రిన్ ల జ్ఞాపకార్థం సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని త్రినిటీ విద్యాసంస్థలు ప్రపంచ చందమామ(జాబిల్లీ) ఇంటర్నేషనల్ మూన్ డే ను ఘనంగా నిర్వహించారు.బ్లూ డే కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అంతరిక్ష ప్రయాణ దుస్తులు మరియు కాస్ట్యూమ్స్ లలో అందరినీ ఆహ్లాద పరిచారు.ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులంద రూ నీలి రంగు దుస్తులలో వచ్చి, నీలిరంగు గాలి బుడగలు నీలిరంగులొ (ఆకాశం) పాఠశాల ఆవరణను అలంకరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల మాట్లాడుతూ... బాల బాలికలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ చందమామనే కాక అన్ని గ్రహాలలో విహరించాలని,ఆ దిశగా ప్రయోగాలు జరగాలని ఆశిస్తూ నీలిరంగు ప్రశాంతతకు,ప్రేరణ, విశాలమైన ఆకాశం లాంటి హృదయము కలిగి ఉండాలని, జీవకోటి మనుగడ ఆకాశం వర్షిస్తేనే జరుగుతుందని ఉద్బోధించారు.ఈ కార్యక్రమాన్ని సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణా రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు లోవ కుమారి,భార్గవి, సుమలత కరుణ,మౌనిక,వనజ తదితరులు పాల్గొన్నారు.

## మూసి కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయాలు అమలు చేయాలి




– సారంపల్లి మల్లారెడ్డి (అఖిల భారత కిసాన్ సంఘం జాతీయ నాయకులు)
యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 20(నిజం చెపుతాం)
మూసి కాలుష్యం వల్ల భువనగిరి,నల్లగొండ, సూర్యపేట జిల్లాల లక్ష ఎకరాల్లో పంటలు కలుషితం కావడమే గాక ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని మూసి కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయాలు అమలు చేయాలని అఖిలభారత కిసాన్ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో కొండమడుగు నరసింహ, మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మూసీ ప్రక్షాళన, కృష్ణ గోదావరి జలాల సాధనకై జరిగిన చర్చా గోష్టిలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మూసి నీటితో పండిన పంటను తినడం వల్ల క్యాన్సర్, చర్మ వ్యాధులు, మహిళలకు గర్భకోశ వ్యాధులు అదేవిధంగా అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూసి కాలుష్య నివారణకు అనేక పోరాటాలు నిర్వహించిన పాలకులలో మాత్రం చలనం లేకుండా పోయిందని భవిష్యత్తులో మూసి కాలుష్య నివారణకు కృష్ణా, గోదావరి జలాల సాధనకై దఫళ వారి ఉద్యమాలు చేపడతామని ప్రజలంతా కృష్ణా,గోదావరి జలాల సాధనకై సిద్ధపడాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం,దాసరి పాండు,సామాజికవేత్త చెన్నయ్య,బట్టు రామచంద్రయ్య, నాయకులు సిర్పంగి స్వామి,దయ్యాల నరసింహ,మాయ కృష్ణ, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, బొలగాని జయరాములు,గడ్డం వెంకటేష్,వనం ఉపేందర్,ఈర్లపల్లి ముత్యాలు,గాడి శ్రీనివాస్,బోడ భాగ్య, లావుడ్య రాజు,గంటెపాక శివ, తుర్కపల్లి సురేందర్, రాగీరు కిష్టయ్య,మామిడి వెంకట్ రెడ్డి,పొట్ట శ్రీను, బల్గురి అంజయ్య,పబ్బు నారాయణ,చెర్క వెంకటేష్,కోట రామచంద్రారెడ్డి,ప్రసాదం విష్ణు,ఓవల్దాసు అంజయ్య,హన్మంతు, కవుడే సురేష్,మంచాల మధు,దేవేందర్ రెడ్డి, బుచ్చయ్య తదితరుల పాల్గొన్నారు.

## ప్రతి మనిషి ఒక మొక్కను నాటాలిమిర్యాలగూడ ఆర్డీవో గూడూరు శ్రీనివాసరావు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 20 (నిజం చెపుతాం)
మిర్యాలగూడ ఆర్డీవో గూడూరు శ్రీనివాసరావు గారు, మేధా ఫౌండేషన్ మరియు మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీల సంయుక్త ఆధ్వర్యంలో, మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు వేల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని పెంపొందించడానికి ముఖ్యమయినది. మొక్కలు నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో, ఆక్సిజన్ను పెంచడంలో, అలాగే మట్టిని కాపాడడంలో సహాయపడుతుంది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వాలంటీర్లు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. మొక్కలు నాటడానికి ముందు ప్రజలకు అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించబడింది, అందులో మొక్కల సంరక్షణ, వాటి పెంపకం, మరియు వాటి ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.గూడూరు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, “మొక్కలు మనకు జీవనాధారం. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో కనీసం ఒక్క మొక్క అయినా నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటానికి సహకరించాలి,” అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణం పటిష్టమవుతుందని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారు అభిలషించారు.

## వ్యవసాయ బావిలో పడి రైతు మృతి



రాజాపేట,జులై 20(నిజంచెపుతాం) ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందిన ఘటన కుర్రారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నిమ్మల అనంతరెడ్డి(50) వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు పోయి శుక్రవారం రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో,కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించారు.చివరకు బావిలో వెతకగా తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు.స్థానికుల సహకారంతో పైకి తీసి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.మృతుని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ యాదవ్ తెలిపారు.

## ఫిక్కీ ఆధ్వర్యంలో హైటెక్స్ లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ఎగ్జిబిషన్



ప్రారంభించిన సుమ కనకాల

సంస్థాన్ నారాయణపురం జూలై20 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణ పురం ఫిక్కీ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో హైటెక్స్ లో ఎగ్జిబిషన్ ను ప్రముఖ నటి టీవీ యాంకర్ సుమ కనకాల ప్రారంభించారు. తదనంతరం చేనేత వస్త్రాలను ఆదరించుట కొరకు ప్రత్యేకంగా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్,నిర్వహిస్తున్న స్టాల్ ను సుమ కనకాల ప్రారంభించి, పుట్టపాకకు తలమానికమైన ప్రత్యేకంగా తయారు కాబడిన తేలియా డబుల్ ఇక్కత్ దుపట్టాను స్వయంగా కొనుగోలు చేశారు.సుమ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు నూతన డిజైన్లతో,వివిధ రంగులతో అందమైన వస్త్రాలు తయారవుతున్నాయని,ఈ వస్త్రాలను మనమందరం ఆదరించాలని, వినియోగదారులందరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని చెపుతూ,స్టాల్ ను నిర్వహిస్తున్న సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ అధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి భాస్కర్, కార్యదర్శి గజం పుష్పలత వెంకటేష్,కోశాధికారి పానుగంటి పద్మ వెంకట్రావును వెన్నుదన్నుగా ఉండి వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తున్న తాజా మాజీ సర్పంచ్ సామల భాస్కర్,ని ప్రత్యేకంగా అభినందించారు.

## రాజ్ భవన్ ముందు కెటిఆర్ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 20(నిజం చెపుతాం)

రాజ్ భవన్ లో కేటీఆర్ మాట్లాడిన మాటలపై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...బీఆర్ఎస్ నాయకులు గవర్నర్ ను కలవడం సరికాదు అన్నారు. అసలు గవర్నర్ వ్యవస్థ పై బీఆర్ఎస్ నాయకులకు నమ్మకం ఉందా..అని ప్రశ్నించారు.??అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ను అనేక విధాలుగా కేసీఆర్ అవమానించారని మండిపడ్డారు..?? రాజ్ భవన్ గేటు కూడా దాటకుండా గవర్నర్ ను అనేకసార్లు అగౌరవ పర్చారని.అలాంటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని గవర్నర్ ఆశ్రయించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో రాజ్యాంగంపై దాడి జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారని.తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కాదా.ప్రశ్నించారు.??రాజ్యాంగానికి మాత్రం విలువ ఇవ్వకుండా నియంతృత్వ పాలన చేసింది కాదన్నారు. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని.నిరుద్యోగుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. పదేళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను రోడ్ల మీదకు తీసుకువచ్చింది మీరు కాదా...? అని ప్రశ్నించారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర మీ కేసీఆర్ ది అన్నారు. రుణమాఫీతో రైతులంతా సంతోషంగా ఉంటే కల్వకుంట్ల మాత్రం కడుపులో కుట్రలతో రగిలిపోతుందన్నారు. గవర్నర్ దగ్గరకు పోయినా రాష్ట్రపతి దగ్గరికి పోయినా బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారానికి స్పందన ఉండదన్నారు. తెలంగాణ ఇమేజ్ ను దెబ్బతీయడానికి కల్వకుంట్ల చేస్తున్న కుట్రలు ఫలించవని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సమాఖ్య సంస్థ చైర్మన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు



యాదాద్రి భువన గిరి జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్ బాబు

చౌటుప్పల్,జులై20 (నిజం చెపుతాం):

తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సమాఖ్య సంస్థ చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయి కుమార్ ను యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి,పుష్ప గుచ్చం ఇచ్చి వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు.మరియు వారి జన్మదిన సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంజయ్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలు పరిష్కరించి, మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా మత్స్యకారుల సంఘాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కీములని త్వరితగతిన సొసైటీలకు చెందే విధంగా కృషి చేయాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు బోయిని ఝాన్సీ,కరే రమేష్,రాచకొండ అనిల్,ఏలమోని శ్రీకాంత్,గురాల నిర్మల,తులసి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాలో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి-డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 20 (నిజం చెపుతాం) మిర్యాలగూడ డివిజన్ అడవిదేవులపల్లి మండలంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాల మంజూరు చేయాలని డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ అక్టోబర్ 1 నుండి మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములకు సర్వే నిర్వహించి కబ్జాలో ఉన్న వారికి అక్కడే పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట బాలునాయక్,కొర్ర అశోక్ నాయక్,సూర్య నాయక్, హనుమంతు, భగ్న నాయక్, మాలు, బాలు, మాన్య, ఉమ్లు తదితరులు ఉన్నారు.

## సముద్రాన్ని తలపించిన కృష్ణ కాలనీ



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 20(నిజం చెబుతాం)

25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల కారణంగా 25 వ వార్డు కృష్ణ కాలనీ హరివిల్లు అపార్ట్మెంట్ జంక్షన్ మెయిన్ రోడ్ లో లిసముద్రాన్ని తలపిస్తున్న వర్షపు నీరును మున్సిపల్ జెసిబి సహకారంతో నిల్వ ఉన్న వర్షపు నీటిని రోడ్డుకు ఇరుపక్కల గాడిని కొట్టించి మోరీల్లోకి మళ్లించి కాలనీవాసులకు రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా దగ్గరుండి చేయించడం జరిగింది ఈ పర్యవేక్షణలో భాగంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి గారు మరియు రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి గారు 25 వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మిర్యాలగూడ కు అరుదైన గౌరవం

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 20 (నిజం చెపుతాం)




సామాజిక రంగంలో సేవా కార్యక్రమాల్లో కళాకారులను గౌరవించే కళా సాహితీ సంస్థ లకు కళా పోషకుడు గా తనవంతు సేవలు అందిస్తున్న డాక్టర్ మూసాఆలీఖాన్

మిర్యాలగూడ కు ఒకే రోజు రెండు వేదికలపై గౌరవ అతిథిగా, ఆత్మీయ అతిథిగా ఆహ్వానం అందింది.ఆర్ కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ గురు పౌర్ణమి సందర్భంగా సంగీత, సాహిత్య, నాట్య, కళా గురువులకుగురు పూజా మహోత్సవం.వేదిక తెలంగాణ సారస్వత పరిషత్తు తేదీ 21జులై2024ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రంజిత్.ఆర్ కె కళా ఫౌండేషన్ చైర్మన్ దాశరథి .ఫిలిం సొసైటీ వారుదాశరథి శతజయంతి సందర్భంగా లఘు చిత్రాల పోటీ బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా డాక్టర్ మూసాఆలీఖాన్మిర్యాలగూడ కు ఆహ్వానం.ఈ కార్యక్రమానికి దాశరథి ఫిలిం సొసైటీ వారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగం పల్లి హైదరాబాద్ లో 21జులై2024ఆదివారంనిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన నిర్వాహకులకుకళా సంస్థ లకునన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు నాతోటి సినీ కళాకారులకు గాయనీ గాయకులు సంగీత దర్శకులు కళాకారులకు మరియు యూట్యూబ్ ఛానెల్స్ వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



ఆరెగూడెం మాజీ సర్పంచ్ జాల మల్లేష్

చౌటుప్పల్,జులై20 (నిజంచెపుతాం):

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల నాయకులు జాల మల్లేష్ అన్నారు.చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని రుణమాఫీ చేసి రైతుల పక్షపాతి ప్రభుత్వం అనడానికి నిదర్శనం అని అన్నారు.రాబోయే కాలంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు.అధికారం చేపట్టిన 7నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తూ,అనేక సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం వెంకట్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మునగాల శివాజీ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మారసాల శ్రీకాంత్,ఎన్నపల్లి ముత్తిరెడ్డి,ఎన్నపల్లి రవీందర్ రెడ్డి,కొంతం శేఖర్ రెడ్డి,మారసాల రాములు,రైతులు మునగాల వెంకట్ రెడ్డి,గండికోట లింగయ్య,పల్లె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానంలో 19వ బోనాలోత్సవం ఘనంగా ప్రారంభం



చౌటుప్పల్,జులై20 (నిజంచెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామం జాతీయ రహదారి65 పై నెలకొన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో 19వ బోనాలోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అఖండ దీపారాధన,గణపతి పూజ,పుణ్యవచనం, మరియు అన్నదానం ప్రారంభమయ్యాయి. ఆరగింపు,పుట్టమన్ను తెచ్చే కార్యక్రమం ధర్మాధాయ శాఖ నల్లగొండ జిల్లా వారు పాల్గొన్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్. మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి, బుర్ర స్వామి గౌడ్, ముదిగొండ రమేష్, గుండు శ్రీహరి గౌడ్, చిట్టెంపల్లి జంగయ్య, ఈడుదుల విజయ్, గంగాధర్ గణేష్, అత్తాపురం అంజిరెడ్డి, ఎలువర్తి రవీందర్,కంచర్ల ప్రవీణ్ రెడ్డి,బాలగోని శ్రీకాంత్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,స్థానిక ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## టిఎస్.యు.టి.ఎఫ్ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



చింతపల్లి జూలై 20 నిజం చెపుతాం

టీ.ఎస్.యు.టి.ఎఫ్ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం ను మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘడియ గౌరారం, తీదేడు,ప్రాథమికోన్నత పాఠశాల హొమంతాలపల్లి లను సందర్శించి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులచే యూటీఎఫ్ సభ్యులు గా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె. యాదగిరి గారు మాట్లాడుతూ పాఠశాలలలో స్థానిక సంస్థలకు పారిశుద్ధ పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలలను శుభ్రపరచక పోవడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపం కనిపిస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని మరియు గత రెండు సంవత్సరాలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీఎంబర్స్మెంట్, జి.పి.ఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, వివిధ పాఠశాలలలో మిగిలి పోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గజెటెడ్ ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య , సురేందర్,జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, యూ టి ఎఫ్ మండల సీనియర్ నాయకులు ఈ.హనుమంతు, ఆనంద్ బాబు, వై.శ్రీరాములు, దేవకుమార్,బి.వెంకటేశం,బి.కృష్ణయ్య, కె.శ్రీలత, కె.వాని కుమారి,సువర్ణ, పద్మ, భాగ్యలక్ష్మి,సుమలత,నాగరాజు, సుధాకరరెడ్డి,ప్రభాకరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో నేటి నుండి గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలు.....



చింతపల్లి. జులై 20 నిజం చెపుతాం

కోరిన కోరికలు తీర్చే దైవంగా చింతపల్లి మండల కేంద్రంలో మరో షిరిడి దేవాలయంగా విరాజిల్లుతు హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి పక్కన నెలకొని ఉన్న సాయి మందిరంలో ఈనెల 21 న ( ఆదివారం) నుండి గురు పూర్ణిమ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ మంచి కంటి ధనంజయ పేర్కొన్నారు. పరమ పవిత్రమైన గురు పౌర్ణమి శుభ తితిని పురస్కరించుకొని సద్గురు శ్రీ సాయినాధునికి ఉదయం 11 గంటలకు శంఖాభిషేక పూజ,అభిషేక కార్యక్రమాలు, లక్ష పుష్పార్చన సహస్ర నామాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు వారి వివరించారు. ఆదివారం ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన, 5.30 కాకడ హారతి మరియు గణపతి హొమం, 6.30 కు పంచామృతాభిషేకం,7..30 కు సంస్థాన్ హారతి- అష్టోత్తర పూజ10.30 యాగశాల లో పూర్ణాహుతి,11 శంకు పూజ,12 గంటలకుమధ్యాహ్న హారతి,12.30 కు భక్తుల తోటి శంకులతో సాయినాధుని అభిషేకం,1. గంటకు పూర్ణాహుతి అన్న ప్రసాదం, సాయంత్రం5 గంటలకు మల్లెలతో లక్ష పుష్పార్చన కార్యక్రమం 6 గంటలకు సంధ్యా హారతి, సంకీర్తన సహస్ర దీపాలంకరణ, ఆశీర్వాదం తదుపరి హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 6:30 కు సాయినాధునికి పల్లకి సేవ, 9 గంటలకు సేజ్ హారతి చేపట్టనున్నారు. ఈ గురు పౌర్ణమి మహోత్సవ కార్యక్రమా లను శ్రీ చాముండేశ్వర గురు దత్త పీఠ నిర్వాహకులు బ్రహ్మశ్రీ కొడకొండ్ల శ్రీరామ శరన్ శర్మ గురూజీ, శ్రీ శివ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని వివరించారు. ప్రతి ఏట జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా గురు పూర్ణిమ వేడుకలు నిర్వహిస్తున్నామని చైర్మన్ మంచికంటి ధనంజయ వివరించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది సాయి భగవాన్ భక్తులు పాల్గొని గురుపౌర్ణమి వేడుకలు తిలకించాలని వారు కోరారు. ఈ సమావేశ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, ఆలయ పూజారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుందర్ నగర్‌లో అక్రమ నిర్మాణమంటూ ఇంటిని కూల్చివేసిన, మున్సిపల్ అధికారులు



మిర్యాలగూడ ప్రతినిధి జులై 20 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ , 36 వార్డు లో నాలా పక్కన,ఇంటిని నిర్మించారంటు, ఆ ఇంటిని నిర్మించి గత పదేళ్లు అవుతున్నప్పటికి, ఆకస్మాతు గా ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కావాలనే ఇంటిని కూల్చి వేషారని, బాధితుడు దండగల రంగయ్య తెలిపారు. నాలా పక్కన ఎన్నో ఇల్లు లు, ఉన్నప్పటికీ ని, కూలి పనులు చేసునే, తన ఇంటిని కూల్చడం పై బాధితుడు తనకు న్యాయం చేయాలంటూ, మున్సిపల్ చైర్మన్ తీరు నగర్ భార్గవ్ కు,కలవడం తో పాటు, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసిన బాధితులు,ఇట్టి, విషయమై, మున్సిపల్ కమీషనర్ ను, వివరణ అడగగా, నాలా వెంట ఉన్న, పర్మిషన్ లేని,అన్ని ఇండ్లను కూడా కూల్చడం జరుగుతుందన్నారు.

## నేడు గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

సాయిబాబా మందిరం ఆలయ ధర్మకర్త గుగులోతు బాలాజీ భారతి

తుంగతుర్తి ప్రతినిధి జులై 20 నిజం చెపుతాం

ఈనెల 21 ఆదివారం రోజున తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని గుడి తండా వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు గురి పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు గుగ్గిళ్ళ రామాచార్యుల ఆధ్వర్యంలో 7 గంటలకు పంచామృత విశేష ద్రవ్యములతో అభిషేకము 10 గంటలకు గురుపూజ విశేష పూజా కార్యక్రమం 12 గంటలకు మధ్యాహ్న హారతి హారజానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్త గుగులోతు బాలాజీ భారతి ఒక ప్రకటన తెలియజేశారు .కావున మండలంలోని సాయిబాబా భక్తులంతా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేకంగా కోరారు

## ఎస్సీ కాలనీ వీధిలో పొంచి ఉన్న ప్రమాదం



ప్రత్యేక అధికారులు సమస్యల పరిష్కరించాలని కోరుతున్న వీధివాసులు

తుంగతుర్తి ప్రతినిధి జులై 20 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అత్యంత ప్రమాదకరంగా విద్యుత్తు తీగకు ఆనుకొని వీధికి అడ్డుగా పడిపోయిన తుమ్మ చెట్టు. గత కొంతకాలంగా ఓ ఇంటిలో తుమ్మ చెట్టు ఉన్నది. సంబంధిత అధికారులు చెట్టును తీసివేయాల్సిందని కోరగా యజమాని తీయలేదు. దీనితో వర్షం బలమైన గాలులకు చెట్టు ఒరిగింది. దీనితో వీధివాసులకు కష్టంగా మారింది రాత్రి వేళలో ప్రమాదకరంగా మారింది. తక్షణమే అధికారులు స్పందించి చెట్టును తొలగించాల్సిందిగా వీధివాసులు కోరుతున్నారు.

## తుఫాన్,తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి ప్రతినిధి జులై 20 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి కేంద్రం, శని, ఆదివారం రెండు రోజులు తుఫాను కారణంగా తుంగతుర్తి, మద్దిరాల,నూతనకల్ ,మండల ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకి రావద్దని సర్కిల్ ప్రజలకు సీఐ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్ల లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు కుంటలు. చెరువుల వద్దకి చేపల వేట కోసం, ఈతకు వెళ్లొద్దు, లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. ఎట్టి పరిస్థితుల్లో వర్షం కారణంగా వాహనాలు పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదు, కరెంటు స్తంభాలను తాకే ప్రయత్నం చేయరాదు. అత్యవసర సమయంలో 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సిఐ సూచించారు.

## నేరేడుచర్లలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం...



2 సంవత్సరాలు దాటిన ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రానికి పంపించాలి.

చిన్నారులకు ఆంగ్ల విద్యతో పాటు పౌష్టికాహారం.

రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగ నాగయ్య.

నేరేడుచర్ల 20/నిజం చెపుతాం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ రెండో వార్డ్ పరిధిలోని అంగన్వాడి 2 కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రణపంగా నాగయ్య పాల్గొని చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించాడు.అనంతరం ఆయన మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్ర పరిధిలో 2 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అన్నారు.పిల్లలకు ఆట-పాటలతో ఆంగ్ల మధ్య విద్యతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందించి,పిల్లలను అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇంజమూరి ఉపేంద్ర, వార్డు ఆఫీసర్ గోరుగంటి మధు,ఆయా నాగమణి,ఆశావర్కర్ గురవమ్మ, కమిటీ సభ్యులు ఆకాంక్ష, నాగమణి, శ్వేత,శోభ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలపై -యువత కృషి చేయాలి -ఎస్ ఐ పెరిక రవీందర్

పెన్ పహాడ్ జూలై 20 నిజం చెపుతాం:



డ్రగ్స్ గంజాయి తదితర మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని పెన్ పహాడ్ ఎస్ఐ పెరిక రవీందర్ సూచించారు శనివారం ఆయన నిజం న్యూస్ తో మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డ్రగ్స్ మత్తు నిర్మూలనకు ప్రతి ఒక్కరు మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని ఆయన కోరారు విద్యార్థులందరూ కూడా డ్రగ్స్ గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలను గుర్తించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని ఆయన తెలిపినారు చదువుకున్న విద్యార్థులు అందరూ తాము ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరినీ స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆయన కోరారు యువత మత్తు పదార్థాలు గంజాయి అమ్మిన కొన్న చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపినారు.

## నిధులు రావు... ఇక్కట్లు తీరవు




పెన్ పహాడ్ జూలై 20 నిజం చెపుతాం:

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లదే కీలక పాత్ర గ్రామ అభివృద్ధిలో వారి కృషి ఎనలేనిది సర్పంచుల పదవి కాలం ముగిసినప్పటినుంచి ప్రభుత్వం ప్రత్యేక అధికారుల ను నియమించి గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తోంది. కానీ నిధులను మంజూరు చేయకపోవడంతో గ్రామ కార్యదర్శి ల మీద ఆర్థిక భారం పడుతుంది గత ఆరు నెలల కాలంలో ఒక్కొక్క కార్యదర్శి చేతి నుండి గ్రామపంచాయతీలకు పెట్టుబడులు పెట్టి కొంతమంది కార్యదర్శులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని ఒక కార్యదర్శి పేరు చెప్పటానికి ఇష్టపడని కార్యదర్శి చెప్పినారు. ప్రభుత్వం నిధులు ఎప్పుడు మంజూరు చేస్తుందోనని ఎదురుచూస్తున్నారు ఒక్కో కార్యదర్శి కి నెలకు 30,000 లోపే జీతం వస్తుంది కానీ గ్రామాల్లో నిర్వహణ ఖర్చులు జీతానికి మించి రెట్టింపు అవుతుండడంతో తప్పని పరిస్థితుల్లో వారు అప్పులు తేవాల్సి వస్తుంది ప్రభుత్వం ఆరు నెలలుగా నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రతీ కార్యదర్శి సొంతంగా అప్పులు తెచ్చి వసతులు కల్పించారు తెచ్చిన అప్పులకు వడ్డీ భరించడమే కాకుండా త్వరలో కార్యదర్శులు బదిలీ ప్రక్రియ కొనసాగుతుంది జీ పీ లో రావలసిన నిధులను తీసుకునే క్రమంలో కార్యదర్శిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కార్యదర్శిలు కోరుతున్నారు.

## కోర్టులో సమస్యల పరిష్కారానికి కృషి



జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి

హుజూర్నగర్ జూలై 20 (నిజం చెపుతాం)

న్యాయస్థానాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శనివారం ఆయన న్యాయస్థానాన్ని సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎనిమిది వేలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నాయని అట్టి కేసులను ఒకే ఒక్క న్యాయమూర్తి పరిష్కరించటం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అంతేకాకుండా కక్షిదారులకు కాలయాపన జరగడంతో పాటు సత్వర న్యాయం జరగడం సాధ్యం కాదని చెప్పారు. అందువల్ల హుజూర్ నగర్ కు అదనపు జూనియర్ సివిల్ చేసి కోర్టును మంజూరు చేయడం జరిగిందనీ, అయినప్పటికీ పెండింగ్ కేసుల భారం తీవ్రంగా ఉండటంతో మరొక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరి కొరకు హైకోర్టుకు ప్రతిపాదనలు పంపుతానని తెలిపారు. ఇప్పటికే మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆగస్టు నెలలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా పూర్తి కాలపు న్యాయమూర్తులను నియమించేందుకు హైకోర్టుకు నివేదిక పంపుతామన్నారు. స్థానిక న్యాయస్థానంలో తాగునీటి సమస్య, సిబ్బంది కొరత తదితర ఇతర కారణాలు తన దృష్టికి వచ్చాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన న్యాయస్థానాల భవన సముదాయం, న్యాయమూర్తుల నివాస గృహ భవన సముదాయాలు నిర్మాణాల కొరకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించి వాటి నిర్మాణాల కొరకు అంచనా వ్యయాల నివేదికను అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అట్టి నివేదికను హైకోర్టుకు నివేదిస్తామన్నారు. తనకు ఆప్యాయంగా స్వాగతం పలికి తనను ఘనంగా సత్కరించిన ఆర్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్,జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసుల రవికుమార్, జక్కుల నాగేశ్వరరావు, ఎంఎస్ రాఘవరావు, ధూళిపాళ శ్రీనివాసరావు, కొట్టు సురేష్, కమతం నాగార్జున, వి జి కె మూర్తి, సురేష్, నాయక్, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్, సైదులు, కృష్ణయ్య, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, మహిళా న్యాయవాదులు శ్రీనివాసుల రేణుకాదేవి, కోలా రమాదేవి, సుంకరి ప్రదీప్తి, మంత్రిప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుల వారి గూడెం గ్రామంలో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం.




నేరేడు చర్ల 20జులై (నిజం చెపుతాం న్యూస్) రూరల్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట -అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శనివారం నేడుచర్ల మండలం కందుల వారి గూడెం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాల పిల్లలు రాపోలు సంజన వి హేమంత్ కీ అక్షరాభ్యాసం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శితునిఖిపాటి శివకృష్ణ అంగన్వాడి టీచర్ ఎన్ ఆమని ఆయా-రాపోలుబంగారమ్మ పిల్లలు తల్లిదండ్రులు పత్రికా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం.



నేరేడుచర్ల 20(నిజం చెపుతాం న్యూస్):

భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల పట్టణ, మండల, పాలకీడు మండల స్థాయి కార్యవర్గ సమావేశాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపీ రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీలతరెడ్డి పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణాలో 17 సీట్లకు గాను 8 సీట్లను గెలిపించి కాంగ్రెస్ పార్టీ తో సరి సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం సెల్యూట్ చేస్తుంది అన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరిస్తూ అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల జాప్యం గురించి తెలియజేస్తూ రేషన్ కార్డులు, ఆయుష్మాన్ భారత్, ఫీజు రియంబర్స్మెంట్, రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థులకు ఇచ్చిన విభాగం గ్యారెంటీ, క్షీణించిన శాంతిరభద్రతలు, గ్రామపంచాయతీలకు గ్రహణం, ధరణి ప్రక్షలన, పునాది పడనీ ఇందిరమ్మ ఇల్లు, కాళేశ్వర ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ టాపింగ్ ఆక్రమాలు, విద్యుత్ కొనుగోలు అవినీతి, దాన్యం కుంభకోణం, గొర్రెల పంపిణీ స్కాము, తదితర అంశాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు..ఈసమావేశంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల బిజెపి పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు పార్థనబోయిన విజయకుమార్, పాలకీడు మండల బిజెపి అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, పట్టణ కిషాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, ఒబిసి మోర్చ మండల అధ్యక్షులు చింతలచెర్వు సతీష్, అంబటి నాగేశ్వర్ రావు, కాంపెల్లి నారాయణ రెడ్డి, ఆకుల జగతయ్య, నరీ నాయక్, లక్ష్మణ్ నాయక్, నరేందర్ నాయక్, కిషోర్, నాగిరెడ్డి, నాగయ్య, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు వ్యవస్థను పునర్తీకరించాలి.



ప్రజా భవన్ లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేసిన.

ఆదర్శ రైతు వినోద్ కుమార్ బిక్షం.

నల్గొండ జిల్లా 20 (నిజం చెపుతాం న్యూస్):

ఆదర్శ రైతు వ్యవస్థను పునర్తీకరించాలి నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించిన మిర్యాలగూడ మండలం ఆదర్శ రైతుల సంఘం నాయకుడు అనారం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వినోద్ కుమార్ భిక్షం కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ తీసుకొని ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆదర్శరైతువినతిపత్రంఅందించడం జరిగింది మళ్లీ తిరిగి ఆదర్శ రైతు వ్యవస్థను ఎలక్షన్ మేనిఫెస్టోలోపెట్టిన ప్రకారం ఆదర్శ రైతు వ్యవస్థను పునర్తీకరించాలి తిరిగిఆదర్శరైతులందరినిమళ్లీవిధుల్లోకితీసుకుంటేరైతులకుప్రభుత్వానికిఅనుసంధానకర్తలు గా ఆదర్శ రైతులకు అందుబాటులో ఉంటారనివినయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## రైతు కుటుంబానికి ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ



కాంగ్రెస్ పార్టీతోనే రైతుల.... అభ్యున్నతి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి జులై 20 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం అలుగునూరు గ్రామంలో కొన్నిరోజులు క్రితం రెండు కుటుంబాలకి చెందిన కరెంట్ షాక్ తో గేదెలు మృతి చెందగా వారి గ్రామానికి వెళ్లి సంబంధిత అధికారులకు తెలియజేసి రైతు కుటుంబాలకు నష్టపరిహారం కింద దుండిగల లింగరాజు కుటుంబానికి 1,20,000 రూపాయల చెక్కు , మల్లె బోయిన కాటమయ్య కుటుంబానికి 40 వేల రూపాయల చెక్కులను అందజేసిన మన పేదల పెన్నిధి మన ప్రియతమ నాయకుడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ రైతులకు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీతోనే రైతుల అభివృద్ధి సాధ్యపడుతుందని, ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ జరగడం దేశంలోని రైతులంతా గర్వించదగ్గ విషయమని అన్నారు. రానున్న సంస్థ కథ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యము తో పని చేసి అత్యధిక స్థానాలు గెలుపొందాలని కోరారు

## ప్రాథమిక పాఠశాల సోమారం లో విద్యపై తల్లి తండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ.




నేరేడుచర్ల 20 (నిజం చెపుతాం న్యూస్):

రూరల్ ప్రథం సంస్థ ఆధ్వర్యంలో విద్య పై అవగాహన సదస్సు నిర్వహించారు. నేరేడుచర్ల మండలం, గ్రామం సోమారం ప్రాథమిక పాఠశాలలో శనివారం( 20/7/2024) నాడు విద్యార్థులు తమ విద్యలో వృద్ధి చెందడానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించారు .మండలంలోని 6 గ్రామాలలో కథల పుస్తకాల కిట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథం సంస్థ స్టేట్ హెడ్ రాంబాబు , ప్రోగ్రామ్ హెడ్ సుధాకర్ ,పాఠశాల హెచ్ఎం నాగయ్య ఉపాధ్యాయులు జైహింద్ సార్ జిల్లా కోఆర్డినేటర్ అనసూయ మండల కోఆర్డినేటర్ కలమ్మ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ క్రిష్ణ కుమారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.మీరంతా మాకు సహకరించి నందుకు మా సంస్థ తరపున వీ రందరిక కృతజ్ఞతలు తియజేస్తున్నా ము.

## శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ గా బచ్చు పురుషోత్తం నియామకం




సూర్యాపేట టౌన్ జులై 20 నిజం చెబుతాం:

జిల్లా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ గా బచ్చు పురుషోత్తం ను నియమిస్తున్నట్టు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ నా పై నమ్మకం తో శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సేవ చేసే అవకాశం అదృష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు. నా నియామకానికి సహకరించిన శ్రీ వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త టీజీ వెంకటేష్ ,శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి కి ధన్యవాదములు తెలిపారు . త్వరలో పూర్తి స్థాయి జిల్లా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా పట్టణ ప్రముఖులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఖమ్మం జిల్లాకు పరిమితమైన ఎడమ కాలువ నీరు



సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్

గరిడేపల్లి జూలై 20 (నిజం చెపుతాం)

ఎడమ కాలువ నీరు ఖమ్మం జిల్లాకు మాత్రమే పరిమితమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్ అన్నారు. శనివారం రోజు గరిడేపల్లి మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం ఎన్ఎస్పీ అధికారులు శు క్రవారం ఉదయం 8 గంటలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ నీళ్ళని ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ కు మాత్రమే పంపడం సబబు కాదు. నల్గొండ జిల్లాలో బోర్లు, బావులు, చెరువులు, కుంటలు ఉన్న చుక్కనీరు రానివ్వకుండా గత ప్రభుత్వం చేసినట్లుగా పోలీస్ బందోబస్తు మధ్య ఖమ్మం జిల్లాకు తరలించడం అన్యాయం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదమే కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం దురదృష్టకరమన్నారు. తుమ్మల నాగేశ్వరావు చొరవతో ఏ విధంగా ఖమ్మం జిల్లాకి నీరు వెళ్తుందో అదే విధంగా స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో నల్గొండ జిల్లా రైతాంగానికి కూడా నీరు అందించి ఇక్కడున్న బావులు, చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. పాలేరు మాదిరిగా ఇక్కడ రైతాంగానికి కూడా నీరు వదలడం వల్ల అడు గంటిపోయిన బోర్లు, బావులలో నీరు చేరి వ్యవసాయానికి ఎంతో కొంత ఆసరా అవుతుంది అన్నారు. ఎడమ కాలువ కింద ఉన్న చెరువులు, కుంటలు అన్ని నింపకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.




ప్రయాణం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి-

వరద ప్రవాహాల వద్దకు వెళ్లి సెల్ఫి ఫొటోస్ కోసం వెళ్లి ప్రమాదాల బారినపడొద్దు-

అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలి-

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట-

కోదాడ,జూలై 20 (నిజం చెపుతాం)

అధిక వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు రైతులు వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలి అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరుకు సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశాము అని అన్నారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని అదేశించడం జరిగిందన్నారు. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చు అని తెలిపినారు. నీటి ప్రవాహం వద్దకు సెల్ఫీ ఫొటోస్ కోసం వెళ్ళవద్దు ప్రమాదాల బారిన పడొద్దు.అధిక వర్షాల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలుశిథిలావస్థకు వచ్చిన నివాసలలో ఉండవద్దుచేపల వేటకు వెల్లవొద్దుచెరువులు, వాగులు వద్దకు వెళ్ళవద్దు వాతావరణ తడిగా ఉన్నందున కరెంట్ స్థంబాల వద్దకు వెళ్ళవద్దు. సాధారణ ప్రజలు కరెంట్ రిపేర్ పనులుచేయవద్దు.యువకులు సరదాకోసం వాగులు, చెరువులు బావులు నదులు లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దు.వర్షం తీవ్రత ఉన్నందున పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రయాణ సమయంలో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి రోడ్లపై వర్షం నీరు చేరడం వల్ల వాహనాలు అదుపుతప్పి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. వాహనాలు వేగంగా నడపవద్దు. వర్షం పడే సమయంలో ప్రయాణాలు చేయకుండా వీలైతే వాయిదా వేసుకోవాలి.జాతీయ రహదారి నేషనల్ హైవే 65 పై వాహనదారులు నెమ్మదిగా వెళ్ళాలి.వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తగా ఉండాలి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని తెలిపారు.

## పసి పిల్లల ప్రాణదారం అంగన్ వాడి కేంద్రం



మోతె , జూలై 20 ( నిజం చెపుతాం )శనివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామం అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన సి డి పి ఓ శ్రీవాణి మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో తల్లి తండ్రులను బాగా స్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ రెండున్నర ఏండ్లు దాటిన పిల్లలను అంగన్ వాడి కేంద్రంలో చేర్పించేలా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టటం జరిగిందని ప్రైవేట్ తరహాలో పేద పిల్లల కు ప్రీ స్కూల్ విద్య అందించాలనే ఉద్దేశ్యంతో సామూహిక అక్షర అభ్యాసం , ఆరోగ్యం , క్రీడలు , 6 రోజుల పాటు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్స్ జ్యోతి , సునంద , అంగన్ వాడి టీచర్లు సుజిత , సావిత్రి , ఉషా లతో పాటు అంగన్ వాడి ఆయామ్మలు , గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఎజిపిగా నట్టే సత్యనారాయణ నియామకం



హుజూర్నగర్ జూలై 20 (నిజం చెవుతాం)

హుజూర్నగర్ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ తాత్కాలిక ఏజీపీగా నట్టే సత్యనారాయణ ని నియమిస్తూ సూర్యాపేటజిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. నట్టే సత్యనారాయణ సీనియర్ న్యాయవాదిగా అనేక సేవలందించారు. గతంలో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆరు సంవత్సరాలు సేవలు అందించారు. ఈ సందర్భంగా నట్టే సత్యనారాయణ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాముల రామిరెడ్డి , జక్కుల వీరయ్య , అంబటి శ్రీనివాస్ రెడ్డి , నారపు రాజు శ్రీనివాస్ , కుక్కడ పు బాలకృష్ణ , బార్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి...



అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళకూడదు...

కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368...

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...

సూర్యాపేట జులై 20 నిజం చెపుతా%శీ% న్యూస్ :

భారీ వర్షాలకు అధికారులుఅప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాట్లాడుతూ మన జిల్లాలో వర్షపాతం ఉన్నందువల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులు నిర్వహించే కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో పురాతన ఇళ్లను గుర్తించి ఇల్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కాజ్వేలపై, రోడ్లపై ప్రవాహాలు ప్రవహిస్తున్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రవాహాలు జరిగే చోట సిబ్బందిని పెట్టాలన్నారు. అలాగే ప్రజలు గుర్తించేలా ఎర్రజెండాలు, డేంజర్ బోర్డు, ఫ్లెక్సీలను వాగులు కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను పెట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పరిశుద్యం పనులను నిరంతరం పరివేక్షిస్తూ పట్టణాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ఎప్పుడు గ్రామంలో అందుబాటులో ఉండలాని కమిషనర్లకు పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. ఏ యన్ యమ్ స్థాయి నుండి మెడికల్ ఆఫీసర్ వరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలేక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368 కు కాల్ చేయాలని కల్కర్ తేలిపారు. వర్షాల కారణంగా జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ వే బెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా బానోతు సురేష్ నాయక్ నియామకం



హుజూర్నగర్ జూలై 20 (నిజం చెపుతాం)

హుజూర్నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజీపీగా బానోతు సురేష్ నాయక్ ని నియమిస్తూ సూర్యాపేటజిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బానోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి, బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాముల రామిరెడ్డి జక్కుల వీరయ్య అంబటి శ్రీనివాస్ రెడ్డి , నారపు రాజు శ్రీనివాస్ కుక్కడ పు బాలకృష్ణ , చనగాని యాదగిరి , వట్టి కుట్టి అంజయ్య ,బార్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు



గురు పౌర్ణమి కి సాయి మందిరం ముస్తాబులిలిలి

సూర్యాపేట్ జూలై నిజం చెపుతా%శీ% న్యూస్ :

వ్యాసమహర్షి జన్మదినం (గురు పౌర్ణమి) ని పురస్కరించుకొని గురు పౌర్ణమి వేడుకలు జరుపు కోవడం ఆనవాయితీ.అందులో బాగం గా ఆదివారం గురు పౌర్ణమి సందర్భముగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ సాయి మందిరంలో ఈ నెల 21 ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు.భక్తులు బాబా ను దర్శించుకొనుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అద్యక్షులు కర్నాటి రవి కుమార్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున 5 గంటలకు కాగడ హారతి, సాయి బాబా కు ప్రత్యేక అభిషేకం తో పాటు సాయి బాబా పూజ, అష్టోత్తర పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సాయి పాద దర్శనం

గురుపౌర్ణమి సందర్భముగా ఆదివారం బాబా దర్శనానికి వచ్చే భక్తులు సాయి బాబా వేదిక పై ఎక్కి సాయి బాబా ను పాదాభివందనము చేసుకునే ఏర్పాట్లు చేశారు.

సాయి సత్యవ్రతం

గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 9 గంటలకు మందిర ప్రాంగణంలో సామూహిక సత్య వ్రతము ఏర్పాటు చెయనైనది.సాయి వ్రతం అనంతరం మధ్యాహ్న హారతి,భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు.

షిర్డీ సాయి నాధుని శోభా యాత్ర

గురు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట పట్టణ పురవీధుల్లో శోభా యాత్ర నిర్వహించనున్నారు.ఆ తదుపరి మందిరం లో సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి,రాత్రి 9 గంటలకు శేజ హారతి నిర్వహించి గురు పౌర్ణమి వేడుకలు పరిసమాప్తి చేయనున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా ను దర్శనం చేసుకోవాలని మందిర కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్ లు తెలిపారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు గణ సన్మానం




పెన్ పహాడ్ జూలై 20 నిజం చెపుతాం

మండల పరిధిలోని లింగాల గ్రామంలోఇటీవల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లింగాల నుండి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు వెన్న మధుసూదన్ రెడ్డి, మన్నె వెంకన్న, అనంతుల శ్రీశైలం, ముత్తినేని కోటేశ్వరరావు, రాపోలు శోభన ను జెడ్ పి హెచ్ ఎస్ లింగాల ప్రధానోపాధ్యాయులు వంగూరి యుగేందర్ , ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థుల చే ఘనంగా సన్మానించడం జరిగింది.. తర్వాత పెనపహాడ్ మండల పి ఆర్ టి యు శాఖ తరుపున అధ్యక్ష, కార్యదర్శిలు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ కలిసి సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో మహమ్మద్ జమాల్ షరీఫ్,కందుకూరు శివశంకర్, షేక్ ఖాసీం, షేక్ మంజూర్, సైదా నాయక్, రవి, మాధురి భవాని మరియు మాజీ విద్యాకమిటి చైర్మన్ శ్రీమతి గార్లపాటి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు..

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- ప్రయాణం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.
- వరద ప్రవాహాల వద్దకు వెళ్లి సెల్ఫి ఫొటోస్ కోసం వెళ్లి ప్రమాదాల బారినపడొద్దు.- అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలి.లిలిలి

... సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట.లిలిలిలి

సూర్యాపేట జులై 20 నిజం చెపుతాం న్యూస్ ::

అధిక వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ %ఖూ% విజ్ఞప్తి చేసినారు. ఈ మేరుకు సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశాము అని అన్నారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని అదేశించడం జరిగినది. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చు అని తెలిపినారు. నీటి ప్రవాహం వద్దకు సెల్ఫీ ఫొటోస్ కోసం వెళ్ళవద్దు, ప్రమాదాల బారిన పడొద్దు.అధిక వర్షాల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- శిథిలావస్థకు వచ్చిన నివాసలలో ఉండవద్దు.- చేపల వేటకు వెల్లవొద్దు.
- చెరువులు, వాగులు వద్దకు వెళ్ళవద్దు. - వాతావరణ తడిగా ఉన్నందున కరెంట్ స్థంబాల వద్దకు వెళ్ళవద్దు. సాధారణ ప్రజలు కరెంట్ రిపేర్ పనులు చేయవద్దు.
- యువకులు సరదాకోసం వాగులు, చెరువులు, బావులు, నదులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దు.

## క్వారీ యజమాని తో నాకు నా కుటుంబానికి ప్రాణ హాని ఉన్నది

!! లోకాయుక్త ఇన్విస్టిగేషన్ అధికారిపై లోకయుక్తలో పిర్యాదు...

!! పత్రిక ప్రకటనలకు స్పందించిన లోకాయుక్త పిర్యాదు దారుడు మాతంగి ఏసుబాబు...

మోతె జూలై 20 ( నిజం చెపుతాం )

7-5-2024న లోకాయుక్త కమిషన్లో వేసిన కేసు నెంబర్430/2024/%దీ%1పిర్యాదు పై ఇన్విస్టిగేషన్ చేయడానికి వచ్చిన అధికారి మాత్యు కొషి పై మాతంగి ఏసుబాబు అనే సామాజిక కార్యకర్త లోకయుక్త లో పిర్యాదు చేశాడు. ఈ విషయం ఇన్విస్టిగేషన్ చేయడానికి వచ్చిన అధికారి బహిరంగంగా పత్రిక ప్రకటన చేయడ మేంటనీ పిర్యాదు చేసిన నన్ను తప్పు గా చిత్రికరించడం ఏంటని జాతీయ రహదారి పక్కనే క్వారీ ఉన్న మాట వాస్తవం కాదా!ఎస్సారెస్పీ కాలువను అక్రమించుకుని రహదారిగా వాడుకుంటున్నది నిజం కాదా అని పిర్యాదులో పొందు పరిచారు. పిటిషన్ దారుడైన నన్ను పత్రిక ప్రకటనల ద్వారా భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని.ఇన్విస్టిగేషన్ చేయడానికి వచ్చిన అధికారి నిర్ధారణ చేసే చోటున ఉండి పత్రిక విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి నాపై తప్పుడు ప్రకటనలు చేసి ఏకపక్షంగా విచారణ చేయడం నన్ను మానసిక క్షోభకు గురి చేసిందని ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా క్వారీ యజమాని అయిన వంగాల కిరణ్ గౌడ్ తో నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉందని లోకయుక్తలో రిజిస్టర్ పోస్ట్ చేశాడు....

## సాంఘిక నాటకాల కమిటీ అధ్యక్షుడిగా అమృతపూడి



వినుకొండ రూరల్ జూలై 20 (నిజం చెపుతాం) సాంఘిక నాటకాల నూతన కమిటీ అధ్యక్షుడిగా అమృతపూడి సాల్మన్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక కొత్తపేటలోని సాంఘిక నాటకాల వినుకొండ డైరెక్టర్ అండ్ డాన్స్ మాస్టర్స్ మాస్టర్స్ అసోసియేషన్ గుర్రం జాషువా కళానికేతన్ కళాకారుల సంఘం కార్యాలయములో నిర్వహించిన సమావేశంలో అమృతపూడి సాల్మన్ రాజును ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళారంగం నందు అంకితభావంతో పనిచేసే కళామతల్లి ముద్దుబిడ్డ కళాకారులు కలలు అంతం కాకూడదని వారి యొక్క ప్రధానమైన అజెండా అన్నారు. పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో కార్యక్రమాలలో నేనున్నానంటూ మొట్టమొదటిగా ఉండే వ్యక్తి సాల్మన్ రాజు అని కొనియాడారు. వినుకొండ ఏరియా డైరెక్షన్ డాన్స్ మాస్టర్ అసోసియేషన్ తరపున ఎన్నో కార్యక్రమాలలో నేనున్నానని కళాకారులకు సాటి చెప్పి కళా రంగంలో ముందుకు నడుస్తున్న సాల్మన్ రాజుని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ నాటక రంగ కళాకారులు డైరెక్టర్స్ అండ్ డాన్స్ మాస్టర్ అండ్ హీరోయిన్స్ అండ్ స్టేజి ఓనర్స్ వర్కర్స్ నటీనటులు పాల్గొని నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సాల్మన్ రాజును హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పి ఐ కుమార్, సీనియర్ దర్శకులు మరియు కొండ్రముట్ల పెద్దింటి కోటేశ్వరరావు డైరెక్టర్ మరియు డాన్స్ మాస్టర్ ఇజ్రాయిల్ బూడిచర్ల నరసింహారావు కారుమంచి కోటేశ్వరరావు దిగి డైరెక్టర్ భవనాసి వెంకట్రావు నాగులవరం డైరెక్టర్ గుంజరి నరసింహారావు, రామకోటయ్య కొత్తలూరు పిచ్చయ్య కాలువ బి స్కైలాబ్ డాన్స్ మాస్టర్ పార్వతిపురం ప్రభుదాసు చింతలచెరువు కట్టర్ బాబు ఖమ్మం పాలెం డైరెక్టర్ తిరుపతిరావు డైరెక్టర్ గుంటుపాలెం సుధీర్ కామేపల్లి డైరెక్టర్ వంగల ఇశ్రాయేలు ఊడిజర్ల తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి చేలను పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)జూలై 20..నిజం చెపుతాం న్యూస్..

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి శనివారం బిక్కవోలు మండలం మెళ్ళూరు, ఆరి కరేవు లలో ముంపునకు గురి అయిన వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రెండు గ్రామాల్లో సుమారు 1500ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యాయని, భారీ వర్షాల వలన దాదాపు 250ఎకరాల్లో వరి నాట్లు మునిగిపోయాయని స్థానిక నాయకులు చవ్వాకుల చిన అచ్యుతరామయ్య (చినబాబులు), రెడ్డి శ్రీనివాసరావు,రైతులు ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ.... వెంటనే వర్షం నీరు బయటకు వెళ్లేలా కాలువల్లో గుర్రపుడెక్కను తొలగించాలని, కాలువలను పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దిరెడ్డి వీరన్న,వట్టూరి అర్జున్,గంగుమళ్ళ శ్రీనివాస్, పాట్నీడి గంగరాజు (రాజబాబు), కొర్ల వినాయకరావు, జనసేన నాయకుడు దూళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దుదాం



–రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

పార్వతీపురం జులై 19 (నిజం చెపుతాం ప్రతినిధి) :

మన్యం జిల్లాను జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు,సమన్వయం,ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి విస్తృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు గొండుసీతారాం లు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సారధ్యంలో బాలలు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురించి జిల్లాలో బాలలతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలైన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, పోలీసు శాఖ, విద్యా శాఖ,ఎక్సైజ్ శాఖ,సాంఘిక సంక్షేమశాఖ,పంచాయత్ రాజ్, మున్సిపల్ శాఖ,సమాచార,పౌర సంబంధాల శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య,ఆరోగ్య శాఖ,రైల్వే మొదలగు శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు సారధ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షలో జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు,అలాగే చేపట్టవలసిన నియంత్రణ చర్యలు వివరించడం జరిగింది,ఈ సందర్భంగా మెడికల్ షాప్స్ మరియు మద్యం దుఃఖాణాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసము అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని,కొంతమంది రాష్ట్ర మంత్రులుతో కమిటీ వేసి చర్చలు, నియంత్రణ చర్యలు కోసం ప్రనాళి కలు రూపొందించడం జరిగిందని తెలిపారు.

డ్రగ్స్ నియంత్రణ కోసం మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు,డీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పాఠశాలలు,కళాశాలలు,వివిధ పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అధిక శాతం అధికారులు కోరడం జరుగుతుందని తెలిపారు,అలాగే విద్యా శాఖ,పోలీసులు,సెబ్ అధికారులు వీటి నిర్మూలనపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు,రైల్వే శాఖాధికారులు గవర్నమెంట్ రైల్వే పోలీసు అధికారుల సమన్వయంతో పిల్లలతో మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తుల ములాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు,అలాగే ఔషద నియంత్రణాధికారులు మత్తును కలిగించే వివిధ ఔషదాలను పిల్లలకు అమ్మకుండా కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు,సమాచార పౌర సంబంధాల శాఖాధికారులు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల పిల్లల భవిష్యత్ ఏ విధంగా ఛిద్రం అవుతుందో డాక్యుమెంటరీలు రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచిస్తున్నట్లు చెప్పారు,ఇటువంటి సమీక్ష సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లలకు చక్కని ఫలితాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్టు అప్పారావు,సీతారాం లు చెప్పారు.

## ముంపు ప్రాంతాలను సదర్శించిన ఎమ్మెల్యే నాయకర్.



పోడూరు/నరసాపురం.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజవర్గం వేములదీవి వెస్ట్ లో సర్దుకొడప,వడ్డే వారి మెరక, కాపులకొడప , చిన్నమైనవానిలంక ముంపు గ్రామాలను నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్,టిడిపి ఇంచార్జి పొత్తురి రామరాజు శుక్రవారం సందర్శించారు. అనంతరం వేములదీవి పడమర చిన్నమైనవానిలంకలో దుర్గాదేవి గుడి వద్ద బోజనం విరామం అనంతరం చిన్నమైనవానిలంక వంతెన ని పరీక్షించి తక్షణం దాని శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యపై తక్షణమే స్పందించిన టీడీపీ నేత రెడ్డి శ్రీనివాసరావు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)జూలై 20..నిజం చెపుతాం న్యూస్

గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన బిక్కవోలు మండలం మెళ్ళూరు, ఆరికరేవుల గ్రామాల్లో వరి చేలు నిండా మునిగి గోదావరిని తలపిస్తున్నాయి. ఊట కాలువలో గుర్రపు డెక్క పేరుకుని పోవడంతో వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో రైతుల కష్టాలు గమనించిన ఆరికరేవుల టీడీపీ నేత రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో ఊట కాలువలో గుర్రపుడెక్కను తొలగించే చర్యలు చేపట్టారు.ఈ విధంగా చర్యలు చేపట్టడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసారు.కార్యక్రమంలో కొర్ల వినాయకరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో వాహనాలు తనిఖీ



డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుంటే వాహనాలు సీజ్– జిల్లా రవాణా శాఖాధికారి

పార్వతీపురం జులై 19, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ మధ్య కాలంలో ప్రయాణికులతో ప్రయానిస్తున్న సరుకు రవాణా వాహనములు మరియు ఆటో రిక్షా/మాక్స్ కాబ్ లు అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తూ రోడ్ ప్రమాదాలకు గురి అవుతున్న నేపధ్యంలో రాష్ట్ర రవాణా శాఖ ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం, జిల్లా రవాణా శాఖ గత మాసం రోజులుగా అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆటో రిక్షాలను ప్రత్యేక తనిఖీలను నిర్వహించి, ప్రయాణికులతో ప్రయానిస్తున్న సరుకు రవాణావాహనములు మరియు అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆటో రిక్షా/ మాక్స్ కాబ్ లు లపై కేసులు పెట్టి అపరాధ రుసుమును వసూలు చేయడమైనది. మరియు వాహన పత్రాలు లేని కొన్ని ఆటోరిక్షాలను సీజ్ చేయుట జరిగింది.ప్రత్యేక తనిఖీలలో భాగంగా జిల్లా రవాణా శాఖాధికారి ఆదేశాల ప్రకారం ఈ దిగువ రవాణా శాఖ తనిఖీ బృందం మరియు పార్వతీపురం %=ుజ% డిపో సిబ్బంది సహకారంతో కునేరు సెంటర్ రోడ్లో ప్రత్యేక ఉమ్మడి తనిఖీలను నిర్వహించి అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న 6 వాహనాలపై (ఆటో రిక్షా మరియు యితర వాహనాలు) పై కేసులు పెట్టి సుమారు 22 వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయుట జరిగింది. మరియు అధిక ప్రయాణికులతో ప్రయానించుట వలన కలిగే రోడ్ ప్రమాదాలపై వాహన డ్రైవర్స్ కు అవగాహన కల్పించుట జరిగింది. ఈ రోడ్ ప్రమాదం వలన కలిగే కుటుంబ యజమాని మరణం వలన ఆ కుటుంబం చిన్నాభిన్నం అవడమే కాకుండా అన్ని విధాల నష్ట పోతుందని తెలియ చేయడం జరిగింది.

జిల్లాలో అధిక ప్రయాణికులతో ప్రయాణం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మరియు ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా వాహనములను నడపడంపై ప్రత్యేక తనిఖీలు విరివిగా జరుగును కావున జిల్లాలో ప్రయాణికులతో వెళ్ళే వాహనధరులందరూ వాహన పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించరాదని మరియు వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రయాణించ వలసిందిగా జిల్లా రవాణా శాఖాధికారి కోరడమైనది తద్వారా రోడ్ ప్రమాదాలను నివారణకు సహకరించవలసినదిగా తెలియచేయదమైంది.

## మన్యం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.మాధవరెడ్డి, ఐపియస్ .

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం.

ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం.

పార్వతీపురం, జూల్కె 19, (నిజం చెపుతాం ప్రతినిధి) :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇంతకుమునుపు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా పనిచేసిన విక్రాంత్ పాటిల్, ఐపియస్ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్.వి.మాధవరెడ్డి,ఐపియస్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి,ఐపియస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మొదటగా ఏఆర్ సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించి,తదుపరి వేద మంత్రోచ్చారణల నడుమ బాధ్యతలు చేపట్టినారు, పూరోహితులు ఆశీస్సులు అందజేశారు. అదనపు ఎస్పీ డా . ఓ. దిలీప్ కిరణ్ ,పార్వతీపురం %ాణూూ% సునీల్ షరోన్,ఐపిఎస్ , పాలకొండ %ాణూూ% జి.వి.కృష్ణా రావు స్వాగతం పలికి, పుష్పగుచ్చాలుతో అభినందనలు తెలియచేసారు.

అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలోని మిడియాతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా రావడం తనకు చాలా సంతోషంగా ఉందని,పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి, ఉప–ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి అందరిసహకారంతో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.జిల్లాలో గిరిశిఖర ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు నివారణ,అక్రమ మద్యం నివారణ,నాటుసారా నివారణ, గంజాయి రవాణావంటి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. జిల్లాలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంద్వారా ప్రజలు అందజేసే సమస్యలను తెలుసుకొని చట్టపరంగా పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. జిల్లాను ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటూ ,జిల్లా యంత్రాంగం, పోలీసు సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం అని మరియు మీడియా వారు తమ వంతు సహాకారం అందించాలని కోరుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా . ఓ. దిలీప్ కిరణ్ ,పార్వతీపురం %ాణూూ% సునీల్ షరోన్,ఐపిఎస్ , పాలకొండ %ాణూూ% జి.వి.కృష్ణా రావు, ఎస్బి సిఐ సిఎచ్.లక్ష్మణరావు,డిసిఆర్బీ సీఐ బి.ఎం.డి.ప్రసాద్, ,పార్వతీపురం పట్టణ, గ్రామీణసిఐలు కృష్ణారావు, రవికుమార్,జిల్లా సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు,డిపిఒ,ఎస్బీ,డిసిఆర్బి విభాగాల సిబ్బంది జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్మశాన వాటిక వద్ద పేరుకుపోయిన చెత్త శుభ్రం



పార్వతీపురం జులై 20, (నిజం చెపుతాం ప్రతినిధి) :

పార్వతీపురం నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధి 22,23 వార్డ్ లింగ వీధి, సారికి వీధి గల స్మశాన వాటిక వద్ద ఎంతో కాలంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను, కాలువల పూడుకలను, రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని మున్సిపల్ జెసిబి సహాయంతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాపాకా అనంత్ ఆధ్వర్యంలో తొలగించారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టండి





పాత బస్టాండ్ నుంచి రాయగడ వెళ్ళె రోడ్డు లో పెద్ద పెద్ద గుంతలు పూడ్చండి.

పార్వతీపురం జులై 20, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ నుండి వివేకానంద కాలనీ కి వెళ్ళె రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులకు నరకప్రాయంగా మారిందని వాపోతున్నారు. ఈ రోడ్డు పెద్ద పెద్ద గుంతలమయం అయిందని... ఈ రోడ్డుపై ఆటోలుకానీ, ద్విచక్రవాహనాలు, లారీ లు, ఆర్టీసీ బస్సులు వెళ్లాలంటే చాల కష్టంగా ఉందని మండిపడుతున్నారు. ఈ రోడ్డుపై గుంతలు ఉండడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ప్రయాణికులు కూడా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. రాత్రి వేళ ఈ రోడ్డుపై ద్విచక్రవాహనంలో వెళ్లాలంటే ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో అని భయాందోళన చెందుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే సంబందిత అధికారులు ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు స్పందించి ఈ రోడ్డును శాశ్వత పరిష్కారం దిశగా మరమ్మతు లు చేపట్టాలని స్థానికులు, ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## ఖర్చులేని తోట సాగు... వాక్కాయ

కోతులు, పశుపక్షాదుల బెడద లేదు... తక్కువ నీరందిన పంట దిగుబడి

ఎకరాకు 60 నుండి 80000 వేలు.... సంపాదన

తుంగతుర్తి ప్రతినిధి జులై 20 నిజం చెపుతాం

సాగు నీటి తడులు అక్కర్లేదు. అంతా వర్షాధారమే. చీడపీడల బెడద బొత్తిగా లేదు. పంటను గొడ్లు తింటాయన్న భయం లేదు. దీని కొమ్మలకే ముళ్లుంటాయి కాబట్టి వేరే కంచె వేసే ఖర్చు లేదు. మొక్కలు నాటిన మూడో ఏడాది నుంచి కాయలు కోసి అమ్ముకోవడమే! కోత కూలి తప్ప మరే ఖర్చు లేదు. అలా సుదీర్ఘకాలం ఎంచక్కా పంట తీసుకుంటూనే ఉండొచ్చు. భలే బాగుంది కదండీ.. ఖర్చులేని తోట సాగు కథ! ఇంతకీ ఈ పంట పేరు చక్యాండేట్‌బిచెర్రీ.. అదేనండీ..చవాక్కాయ! %ఝుతీఅంయిఝుతీఝుఅఝుం% దీని శాస్త్రీయ నామం. కడివేటి విశ్వనాథ రెడ్డి, జగన్నాథ రెడ్డి ప్రకాశం జిల్లాలో ఈ పంట సాగుకు శ్రీకారం చుట్టారు. ఇతర రైతులకు మార్గదర్శకులుగా నిలిచారు.

అందరూ సాగు చేసే పంటలను ఆరుగాలం కాయకష్టం చేసి, అయినకాడికి అప్పులు చేసి పంటలు పండించినా.. దిగుబడి లేకనో, మార్కెట్‌లో ధర దక్కకనో రైతులు ఆర్థికంగా నష్టాల పాలవుతున్న రోజులివి. అయితే, కొండంత ధైర్యంతో కొత్త పంటలపై దృష్టి సారిస్తూ.. చక్కటి ఆదాయం పొందే రైతులు కొందరే! వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న అటువంటి ధీశాలురు కడివేటి విశ్వనాథ రెడ్డి, జగన్నాథ రెడ్డి రైతు సోదరులు. తమ ప్రాంతానికి కొండ రేగు, సుబాబుల్ సాగును పరిచయం చేసిన ఈ రైతు సోదరులు.. ఇప్పుడు మరో చక్కని ఆహార పంటను సాగు చేస్తూ కొత్తదారి చూపుతున్నారు. అడవి జాతికి చెందిన ఈ పంట పేరు క్యాండేట్ చెర్రీ లేదా వాక్కాయ. వాక్కాయలు తెలిసినవే అయినా దీర్ఘకాలిక పంటగా దీన్ని సాగు చేయడం కొత్త విషయం.

ఎకరానికి 200 మొక్కలు

విశ్వనాథరెడ్డి చెప్పిన వాక్కాయ సాగు విశేషాలు ఇవీ..

ఒంగోలులో 1984లో మధుసూదన్‌రెడ్డి అని ఉద్యాన శాఖ అధికారి ఉండేవారు. ఆయన సలహాతో కొండరేగు పంటను జిల్లాలో తొలిసారిగా సాగు చేశాం. ఆ తర్వాత మూడేళ్లకు వారణాసి నుంచి వాక్కాయ మొక్క తెచ్చి నాటాం. దిగుబడి బాగుండటంతో నారు పెంచి ఇతర రైతులకు కూడా విక్రయిస్తున్నాం. ఈ పంట సాగుకు నల్లరేగడి నేలలు అనువుగా ఉంటాయి. మొదట సాళ్ల మధ్య 9 అడుగులు, మొక్కల మధ్య 12 అడుగులు ఖాళీ ఉంచి నాటాం. రెండేళ్లకే దట్టంగా పెరిగి మధ్యలో నుంచి మనిషి వెళ్లే సందు కూడా లేకపోవడంతో.. మధ్య సాళ్లలో చెట్లను తొలగించాం. ఎకరాకు 200 మొక్కలు మిగిలాయి.

కలుపు బెడద వల్ల అంతర పంటల సాగు ప్రయత్నం మానుకున్నాం. ఈ మొక్క ఖరీదు రూ.15– రూ. 20 వరకు ఉంది. మొక్కలు నాటేందుకు మరీ లోతు గుంటలు తీయాల్సిన అవసరం లేదు. కేవలం జానెడు గుంటలోనే నాటేయొచ్చు. మూడో ఏట నుంచి పంట చేతికొస్తుంది. మొక్కలు నాటేటప్పుడే ఎకరానికి 4 ట్రాక్టర్ల చివికిన పశువుల ఎరువు తోలాం. ఇది ఎడారి మొక్క కాబట్టి నీరు లేకపోయినా బతుకుతుంది. ఎక్కువ నీరు పెడితే దిగుబడి తగ్గుతుంది! ఫిబ్రవరి– ఏప్రిల్ మధ్యలో చెట్లు పూతకు వస్తాయి. జూలై, ఆగస్టు నెలల్లో వర్షం పడిన వెంటనే పూత కాస్తా పిందెలవుతాయి. ఆ తర్వాత కొద్ది రోజులకు పంట కోతకొస్తుంది. ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. కిలో ధర రూ.30 పలుకుతుంది. ఏడాదికి ఎకరాకు రూ.90 వేల ఆదాయం వస్తుంది. ఎరువులు, కోత కూలీ ఖర్చు రూ.15 నుంచి 20 వేలకు మించదు. వాక్కాయ చెట్ల ఆకుల నుంచి పాలు వస్తుంటాయి. అందువల్ల గొర్రెలు, గేదెలు వీటి జోలికి రావు.

ఈ పంటకు పెట్టుబడి తక్కువ. ఆదాయం ఎక్కువ. మార్కెటింగ్ మొదట్లో ఇబ్బందిగా ఉండేది. ఇటీవల విజయవాడలో వాక్కాయ ఫ్యాక్టరీ ఒకటి ఏర్పాటు కావడంతో ఇప్పుడు ఇబ్బంది లేదు. రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులు మా వద్ద నుంచి వాక్కాయ మొక్కలను తీసుకెళ్తున్నారు. ప్రకాశం జిల్లాలో 30 నుంచి 40 ఎకరాల్లో మాత్రమే వాక్కాయ సాగవుతోంది. ప్రస్తుతం ఏడెకరాల్లో వాక్కాయ సాగు చేస్తున్నాం. మరో మూడు ఎకరాల్లో పంట వేయబోతున్నాం.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గార్ల రైల్వే స్టేషన్ నందు పలు నిలుపుదల చేయాలని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ కు వినతిపత్రం



గార్ల, జులై 20, నిజం న్యూస్:– మండల కేంద్రమైన గార్ల రైల్వే స్టేషన్ నైజాం నవాబ్ కాలం నుండి పేరుగాంచిన రైల్వే స్టేషన్ కలదు. మరియు సికింద్రాబాద్ నుండి విజయవాడ వరకు ఏజెన్సీ ఏరియాలో గార్ల రైల్వే స్టేషన్ ఒకటి మాత్రమే కలదు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న అదిలాబాద్ ఎంపీ గోడౌన్ నగేష్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రజల సమస్యలు నిత్యం తెలిసి ఉంటుంది కాబట్టి గార్ల రైల్వే స్టేషన్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శాతవాహన లేదా ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ నిలుపదలకు కృషి చేయాలని అలాగే గార్ల రైల్వే స్టేషన్ ఎంతో ప్రసిద్ధిగాంచి ఉన్నందున గార్ల రైల్వే స్టేషన్ అప్డేట్ చేయించాలని, రైల్వే స్టేషన్ లో పలు ప్రధాన సమస్యలు పరిష్కరించాలని, కోరుతూ రైల్వే ప్రయాణికుల కమిటీ తరఫున వినతిపత్రం సమర్పించడమైనది, ఈ కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించే కార్యక్రమంలో ఈశ్వర్ లింగం వజ్రం నాగేశ్వరరావు జడ సత్యనారాయణ రాజశేఖర్ జంపాల వెంకన్న శాంతి కుమార్ దువ్వ సతీష్ ఇర్రి రవి బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**– ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 20,( నిజం న్యూస్)దాశరథి శత జయంతి ఉత్సవాల ప్రారంభసభను ఈనెల 22న మహబూబాబాద్ లో నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఈనెల 22న దాశరథి స్వగ్రామమైన చిన్నగూడూరు మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి చిన్నగూడూరు నుండి మహబూబాబాద్ వరకు బైక్ ర్యాలీ అనంతరం మహబూబాబాద్ లో ప్రారంభసభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కవులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , బానోత్ రవికుమార్ , గునిగంటి కమలాకర్ , జెర్రిపోతుల వెంకన్న , మంగళంపెల్లి కన్నా , వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ , డౌలాగర్ శంకర్ , అంబాల శివకుమార్ , కరుణాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ అధ్యక్షుని పదవికి నామినేషన్ వేసిన కొర్ని అనిల్



కురవి,నిజంచెపుతాం,జూలై, 20: మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పదవికి కురవి మండలంలోని తిరుమలపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ యూత్ నాయకులు కొర్ని అనిల్ నామినేషన్ దాఖలు చేశారు,ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కొర్ని అనిల్ మాట్లాడుతూ...కురవి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే కురవి మండలాల్లోని చుట్టుపక్కల కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అలాగే గ్రామ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను అని అన్నారు. నూతన అధ్యక్షుల పదవులకు జిల్లా అధ్యక్షుల పదవులకు మండల అధ్యక్షులు పదవులకు టీపీసీసీ చర్యలు చేపట్టిన అందులో భాగంగా మండల అధ్యక్షుని పదవికి కొర్ని అనిల్ ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలం నుండి నేను పోటీగా ఉంటున్నానని మీ అందరి సహకారం అండదండలు ఆశీస్సులు నాపై ఉంచాలని కోరుకుంటున్నాను.

## వీరభద్ర సన్నిధిలో మహా అన్న సంతర్పణ కార్యక్రమం

**- శ్రీ కాళీ వారాహి శక్తి పీఠం శిష్య బృందం.**
**- మహిమాన్వితమైన పురాతన ఆలయాలు,శక్తి పీఠాలలో మహా అన్నదానం.**



కురవి,నిజంచెపుతాం,జూలై, 20:బెంగళూరు కు చెందిన శ్రీ కాళీ వారాహి శక్తి పీఠం శిష్య బృందం శనివారం కురవి భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిష్య బృందం శక్తి పీఠం గురువుగారి ఆశీస్సులతో దేశంలోని మహిమాన్వితమైన పురాతన ఆలయాలు,శక్తి పీఠాలలో మహా అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం లో ఇప్పటికే వారణాసి,అరుణాచలం,అమరావతి,శ్రీశైలం వంటి ఆలయాలలో భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు శిష్య బృందం తెలిపింది.

## జిల్లాలో రెండు రోజులపాటు భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగం

**- అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయండి - మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**
**- అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి.**
**- భారీ వర్షాల దృశ్య అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656928 నంబర్ కు సంప్రదించగలరు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 20,( నిజం న్యూస్)రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజుల పాటుమహబూబాబాద్ జిల్లాకు భారీ వర్షాలు (రెడ్ అలర్ట్) సూచించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం,జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుంది. ఈమెరకు జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100 కు లేదా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అత్యవసర సమయంలో స్పందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు 8712656928 నంబర్కు సంప్రదించగలరని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని పోలీస్ స్టేషన్ల నందు అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాలు పడి వాగులు వంకలు పొంగి ప్రవహించే గమనిస్తూ ఉండాలని, వాగులనుండి నీరు రోడ్డు పైకి ప్రవహించే సమయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలని సూచించారు. చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకుండా ఉండాలని సూచించారు. చెట్ల కింద, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉండకుండా చూడాలి. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పాత భవనాలలో ఉండకుండా చూడాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం స్థితిగతులపై ముందస్తు సమాచారం తెలుసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పోలీస్ అధికారులు పర్యవేక్షించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల రాకపోకలను గమనించాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని ఉన్నందున సిబ్బంది అలాంటి ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పొంగి పోరుకుతున్న వాగులకు వద్ద బారికెడ్స్ ఏర్పాటు మహబూబాబాద్ జిల్లా గార్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపూర్ చెక్ డాం నీటిమట్టం 2 సెంటిమెటర్లు మేరకు పెరిగినందున గార్ల ఎస్.ఐ ఎన్. జీనాథ్ సిబ్బంది తో కలసి వాహనాలు వెళ్లకుండా బారికెడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

## రోల్లపాడు వద్ద రిజర్వాయర్ నిర్మించి ఏజెన్సీ రైతులకు న్యాయం చేయాలని ఎంపీ కి వినతి పత్రం



గార్ల, జులై 20, నిజం న్యూస్:– సీతారామ ప్రాజెక్టు జలాలు మొదటి ప్రాధాన్యత ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని ఆదిలాబాద్ ఎంపీ గోడెం నాగేష్ కు వినతిపత్రం అఖిలపక్షం నేతృత్వంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీతో జడ సత్యనారాయణ, ఈశ్వరలింగం, మాట్లా డు తూ అశ్వపురం మండలం కుమ్మరిగూడెం వద్ద గోదావరి జలాలు టేకులపల్లి మండలం లోని రోళ్ల పాడువద్ద రిజర్వాయర్ నిర్మించి కొత్తగూడెం పిన పాక ఎల్లందు డోర్నకల్ మహబూబాద్ నియోజకవర్గ లలోని భూముల కు నీరు అందిస్తామని ఫిబ్రవరి 16 2016లో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తుమ్మల నాగేశ్వరరావు లు శంకుస్థాపన చేశారని ఆ డిజైన్ ను మార్చడం వలన ఈ ఐదు నియోజకవర్గాలకు ఒక్క ఎకరంకు కూడా నీరు అందదని అన్నారు. గార్ల మండలం నుండి పాలేరు చెరువుకు వెళ్లి అక్కడ నుండి ఖమ్మం వైరా అటువైపు నుండి వేరుగా రాష్ట్రమైన ఏపీకి నీళ్లు వెళతాయని అన్నారు. ఏజెన్సీలో ఉన్న ఆదివాసుల భూములకు మైదానంలో ఉన్న రైతులకు చుక్కనీరు రాదని అన్నారు జూన్ 19 2024న సీతారాం ప్రాజెక్టు రన్నర్ ను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నాడు ఆదివాసులకు గిరిజనేతరులకు ఏజెన్సీ మండలాలకు అన్యాయం చేసిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నియోజకవర్గాలకు చుక్కనీరు ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. టేకులపల్లి మండలం రోలపాడు చెరువును రిజర్వాయర్ గా విద్య ప్రాతిపదికన పూర్తి చేసి కొత్తగూడెం పినపాక ఇల్లెందు డోర్నకల్ మహబూబాబాద్ లకు సాగునీరు అందించాలని, అన్ని ఏజెన్సీ మండలాలకు నీరు అందించాలని, మూడు బయ్యారం చెరువును బ్యాలెన్స్ సింగ్ రిజర్వాయర్ గా తక్షణమే పూర్తి చేయాలని, సీతారామ ప్రాజెక్టు పట్ల పాలకుల నిర్లక్ష్యం వీడాలని, డిజైన్ను మార్చవద్దు ఐదు పాత డిజైన్ను మార్చి కొత్త డిజైన్ ను రూపొందించడం వల్ల తీవ్రనష్టం జరుగుతున్నదని, కొత్త డిజైన్ ను రద్దు చేయాలని, వినతి పత్రాలతో సమర్పించి విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న ఇర్రి రవి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా మండలంలోని పలు చెరువులు కుంటలకు జల కలలు

**- పాలెంవాగు ప్రాజెక్ట్ కు మల్లాపురం రాచపాల్లి వెళ్ళే మూడు దారులలో నిర్మాణంలో ఉన్నా రోడ్డు మార్గం పూర్తిగా నీటితో మునక.**
**- ముందస్తు సహాయ చర్యల్లో భాగంగా రెండూ మర పడవలు మండలానికి కేటాయింపు.**



వెంకటాపురం (నూగూరు) జూలై/20 శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు కారణంగా వెంకటాపురం మండలంలోని పలు వాగులు, వంకలు పొంగి పొర్లు తున్నాయి. రాత్రి నుండి విద్యుత్ లో అంతరాయం ఏర్పడి మండలము మొత్తం అంధకారం లో ఉండడం జరిగింది. వాయుగుండం కారణంగా, తెలంగాణా అంతటా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని అత్యంత ఎక్కువ వర్ష పాతం నమోదయ్యే ములుగు, భూపాలపల్లి భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాదు, పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అలాగే వరదలు వచ్చే అవకాశం వుంది కనుక ముందుగానే ఉన్నత అధికారులు సహాయ కార్యక్రమాలకు పడవలు సిద్ధం చేసినట్టు తెలుస్తోంది భారీ వర్షాలు అధికం ఉన్నందున మత్స కారులు గోదావరి నదీ లోకి చేపల వేటకు వెళ్లవద్దని జిల్లా అధికారులు హెచ్చరికలు జారీచేశారు. గోదావరి నదీ ప్రవాహం ఎక్కువగా ఉన్నందున చేపల వేట నిషేధించినటు ఆ శాఖ అధికారులు తెలిపారు. వెంకటాపురం మండలం లోని ఆలూబక పంచాయితీ తానిపర్తి గ్రామానికి చెందిన బానరీ రాజు గోదావరి నది కి చేపల వేటకు వెళ్ళి గల్లంతుఅయ్యి. మృతి చెందినాడు. మూగ జీవాలను వాగులు దాటించవదు అని అధికారులు సూచనలూ చేశారు. మండలంలోని శివాలయం వీధి ప్రాంతాలలో పలు ఇళ్లలోకి నీరు చేరి ఆ ప్రాంత వాసుల అవస్థలు పడినట్లు తెలుస్తుంది. వాయు గుండం కారణంగా ఏజెన్సీ లో మరియు తెలంగాణ లో విస్తారంగా వానలు కురుస్తున్నా నేపథ్యంలో అధికారులు ముదాస్తు సమాచారం లేకుండా సెలవులు పై వెళ్ళకుడదు అని అదికారులు ఆదేశించినట్టు తెలుస్తుంది. ముఖ్యంగా,మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు జలకల సంతరించుకుంది, ఎగువ ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కురిసిన వానలు ప్రాజెక్ట్ కు నీరు వస్తుంది. ప్రస్తుత నీటి మట్టం 125.3మీటర్స్. ఇన్ఫ్లో 3750 క్యూసెక్కులు ఔటఫ్లో స్పిల్ వే 3600 క్యూ సెక్కులు ప్రాజెక్టు నాలుగు గేట్లు ద్వారా నీరు బయటకు విడదల అవుతుంది. మండలంలోని కంకల వాగు, బోడి చెరువు, ఎదుల్ల చెరువులు నిండు కున్నాయి. వెంకటాపురం మండలంలోని రాచపల్లి, మల్లపురం, మరియు పాలెం ప్రాజెక్ట్ కు వెళ్ళే మూడు దారులలో ఒక రోడ్డు మార్గం నీట మునిగినది. పలు వ్యవసాయ క్షేత్రాలలో వర్షం నీటితో వరదలా పారుతున్నాయి. అలాగే వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం లోని ప్రసిద్ధి గాంచిన ముత్యం దార జలపాతాన్ని ఉన్నత అధికారులు ఆదేశాలమేరకు సందర్శన నిలిపివేశారు. ఈ ప్రాంతాల్లో ఉన్నటువంటి పలు పర్యాటక ప్రదేశాలు, కొంగాల,బొగత జలపాతం,నిషేధించపడైనది అని తెలిపారు. ఆయ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు కూడా పెట్టినట్లు తెలిస్తుంది. పట్టణ ప్రజలు వారి నివాసాలనుండి బయటకు రాని పరిస్థితి ఏర్పడింది. పలు వ్యాపార దుఖాణాలు వ్యాపారాలు మంద కొడిగా సాగాయి.

## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూలై 20(నిజం న్యూస్ )నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ భవనం పై వున్న సెంట్రి పోస్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ వున్న ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని పోలీస్ కమిషనర్ అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకోవడంతో పాటు, పెండింగ్ కేసులు, దర్యాప్తు వున్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఎస్. ఐ అరుణ్ అడిగి తీసుకున్నారు. అలాగే ఈ సందర్భంగా సిపి పలు కేసులకు సంబంధించిన కేసు డైరీ లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ బ్లడ్ డోనర్ - మోటివేటర్ - 2024 అవార్డు




వెంకటాపురం(నూగూరు)జూలై/20ఇంటర్నెషనల్ వైశ్యస్ ఫెడరేషన్ (ఐ వి ఎఫ్) ఆధ్వర్యంలో బెస్ట్ బ్లడ్ డోనర్ %ఊ% మోటివేటర్– 2024 అవార్డు ఫన్షన్ ను హైదరాబాద్ లోని ముషీరాబాద్ వైశ్య హొటల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ చేస్తున్న సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మరియు ముషీరాబాద్ శాసనసభ్యులు గోపాల్ గారు ముఖ్య అతిధులుగా వచ్చింది రక్తదాతలను సన్మానించి సర్టిఫికెట్ మరియు షీల్డ్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య కేంద్రం అధ్యక్షులు రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎన్నుకోబడిన స్వచ్ఛంధ సేవా సంస్థలు మరియు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## డఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం





**- ముఖ్య అతిధి గా పాల్గొన్న చైర్మన్ చింతల నరేందర్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 20(నిజం న్యూస్ )నర్సంపేట మల్లంపెల్లి రోడ్ లో ఉన్న డఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ జుబేదా ఖాన్ ఒక ప్రకటన లో తెలిపారు దీనికి ముఖ్య అతిథి గా పాల్గొన్న చైర్మన్ చింతల నరేందర్ మొక్క ను నాటి వన మహోత్సవ ప్రత్యేకత ను విద్యార్థుల కు వివరించారు. వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారు. అని మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతారు అని వారు చెప్పారు. అంతే కాకుండా పిల్లలకు ఏమేమి ఫ్రూట్ తినాలి వాటి వలన ఉపయోగం గురించి అదేవిధంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వలన ఎదురయ్యే సమస్యల గురించి పిల్లలకు వివరించారు. ప్రిన్సిపాల్ జుబేదా ఖాన్ టీచర్ల సహాయం తో పిల్లలకు గ్రీన్ డే వేడుకలను ను నిర్వహించారు. పిల్లలు అందరూ ఆకుపచ్చని డ్రెస్లు దరించి నినాదాలు చేసుకుంటూ, పిల్లలతో నాటికలు,వేడుకలు నిర్వహించారు. అదే విధంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలకు కలర్ డేస్ ఎప్పుడూ సరదాగా ఉంటాయి. గ్రీన్ డే జరుపుకోవడం యొక్క ఉద్దేశ్యం పిల్లలకు ఆకుపచ్చ రంగు, దాని ప్రాముఖ్యత గురించి మరియు విద్యార్థులలో చక్కటి మోటారు నైపుణ్యాలను పెంపొందించడం. పిల్లల సమగ్ర అభివృద్ధిలో ముఖ్యమైన భాగమైన దృశ్య ఆధారాలు మరియు పదాల మధ్య జ్ఞానపరమైన సంబంధాన్ని సృష్టించేందుకు రంగులను ముందుగా గుర్తించడం సహాయపడుతుంది అని అద్భుతమైన అభ్యాస అనుభవం మరియు ఖచ్చితంగా ప్రతి విద్యార్థిపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుంది ఇలా జరుపడం వలన అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, పిల్లల తల్లీ దండ్రులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**- వారి పెల్లి అనిల్ కుమార్**



గూడూరు ప్రతినిధి జులై 20 (నిజం చెబుతాం )ప్రస్తుతం ఉన్న మన భారతదేశం అభివృద్ధి చెందాలంటే యువకులతో సాధ్యం.ఎందుకంటే ప్రపంచంలో యువకులు ఎక్కువ కల్గిన దేశం మన భారతదేశం. మన దేశం యొక్క దశ దిశ మార్చాలంటే కేవలం రాజకీయ నాయకులు మాత్రమే మార్చగలరు ఎందుకంటే ఎన్నిక అయినా తర్వాత ప్రజాప్రతినిధిగా చట్ట సభలలో, ఏమైనా చట్టాలు తయారు చేయడంలో ముఖ్య పాత్ర వహిస్తారు కాబట్టి రాజకీయానికి అంతా శక్తి ఉంది.కావున మన దేశంలో ఉన్న ప్రతి యువకులు రాజకీయం వైపు మొగ్గు చూపాల్సిన అవసరం ఉంది మరియు యువకుల భాధ్యత ఆది.యువత ఇనుప కండరాలు,ఉక్కు నారాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం,ఆశ అంతా యువత పైననే అని స్వామి వివేకానంద అన్నారు ఈ విషయాన్ని యువకులు దృష్టిలో ఉంచుకోవాలి.యువకులు వర్ణ,వర్గ,లింగ బేధం లేకుండా ,పేదలు,ధనవంతులు అని తేడా లేకుండా సమాజ అభివృద్ధి విషయంలో అవినీతి లేకుండా ముందు అడుగులు వేసే గుణం కలిగిన వ్యక్తులు యువకులు.చరిత్రలో అయిన సమాజంలోనైన యువత పాత్ర ఎంతో కలదు. ఏ ఉద్యమం అయిన విజయవంతం కావాలన్న యువకుల పాత్ర లేకుండ సాధ్యపడదు.యువకులు తలుచుకుంటే దేశాన్ని ముందుకు నడిపించగలరు.మాకెందుకు వచ్చిన రాజకీయాలు అని యువత అనుకోవడం వలనే సమాజం పైన అవగాహన లేని వారు పేరు కోసం రాజకీయాల్లోకి వస్తున్నారు దేశాన్ని ,ప్రజలను దోచుకుంటున్నారు.అవినీతి భ్రష్టి పట్టిన రాజకీయాలను ప్రక్షాళన చేయాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి. మన భారతదేశంలో స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, చంద్రశేఖర్ ఆజాద్, ఝాన్సి లక్ష్మీబాయి మాకెందుకు స్వాతంత్రం అనుకుంటే మనకు ఇప్పటి వరకు స్వాతంత్ర్యం వచ్చి ఉండేది కాదేమో వీరు అందరు యువకులన్నప్పుడే సాధించారు ,వాళ్ళు సాధించినప్పుడు మన యువతకు కూడా రాజకీయాలు కూడా సాధ్యపడుతాయి. స్వామి వివేకానంద,బుద్ధుడు,శంకరచార్యులు వీరు కూడా యువకులుగా ఉన్నప్పుడే ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నరు. అలాగే మన తెలంగాణా ఉద్యమంలో అన్నబతుల రవీందర్, శ్రీకాంతాచారి, మరియు యువకులతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం, అంటే మనం అందరం ఒకటి అర్థం చేసుకోవాలి యువకులు తలుచుకుంటే దేన్ని అయినా సాధించుతారు అని.మన యువకులు పైన ఉన్న వీరందరినీ స్ఫూర్తిగా తీసుకొని మన తెలంగాణ రాష్ట్రంలో జరుగపోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో యువత రాజకీయలలోకి రావాలి. ఈ ఎన్నికల్లో యువకులు నాయకులుగా మరి పోటీపడాలి.గ్రామ అభివృద్ధి పైన మరియు సమాజం పైన అవగాహన లేని వారు మనల్ని పరిపాలిస్తుంటే యువకులు ఇంత చదువుకొని పాలితులుగా మిగిలిపోతున్నారు.ఉద్యోగాలు లేక చదువుకున్న యువత రోజువారీ కూలీగా మరుతున్నారంటే మన అభివృద్ధి ఎలా ఉన్నదో చూడండి అలోచించండి యువత.ప్రస్తుత రాజకీయాల్లో యువత క్షేత్రస్థాయిలో గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొంది అంచలంచెలుగా ఎదిగి రాజ్యాంగ అధికారం చేజిక్కుంచుకోవాలి యువత పాలకుల పల్లకి మోసే భోయాలు కాకూడదు.ఇప్పుడూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులు ఒక సర్పంచ్,%వీూజ్ఞూజ%, వార్డు మెంబర్ గా గెలుపొంది అధికార పీఠం మీద యువకులు కూర్చోవాలి.అప్పుడు మాత్రమే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయి. యువకులు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో సమస్యలు మరియు ప్రశ్నే ఆయుధంగా మార్చుకొని ముందుకు వెళ్తే కచ్చితంగా గ్రామాలలో మార్పు సాధ్యం అయితది. గ్రామాలలో కొందరు నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ ఎన్నికలు అని ప్రజలను అకర్షించుతున్నారు. కానీ యువకులు ఈ స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలతో సంబంధం లేని ఎన్నికలు కేవలం అభ్యర్థిని మాత్రమే దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేయాలి అని ప్రజలలోకి బలంగా తీసుకొని వెళ్లగలిగితే యువకుల పాలన ప్రతి గ్రామంలో కచ్చితంగా వస్తది.

# యూత్ అధ్యక్షుని పదవికి నామినేషన్ వేసిన దడిగల శరత్



కురవి,నిజంచెపుతాం,జూలై, 20: స్థానిక కురవి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దడిగల శరత్ నామినేషన్ దాఖలు చేశారు,ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మండలాల్లోని చుట్టుపక్కల కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అలాగే గ్రామ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తనకే మద్దతు ఇవ్వాలని వేడుకున్నారు..నూతన అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు పదవులకు టీపీసీసీ చర్యలు చేపట్టిన అందులో భాగంగా మండల అధ్యక్షుని పదవికి దడిగల శరత్ ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశానని చెప్పారు..డోర్నకల్ నియోజకవర్గలోని కురవి స్థానికునిగా నేను పోటీగా ఉంటున్నానని యూత్ నాయకులు పెద్దల ఆశీస్సులు నాపై ఉంచి నన్ను ఎన్నుకునే దిశగా అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# వరదలు ముంపు ఉన్నా గ్రామాలనుంచి గర్భిణులను ఆసుపత్రులకు తరలింపు



వెంకటాపురం (నూగూరు) జూలై/20 భారీ వర్షాలు కారణంగా తెలంగాణలో మరియు మండలాల్లో వస్తరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టుప్రాంతాల్లో ఉన్నా గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధి కలిగిన రోగులను వెంకటాపురం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉన్నత అధికారులు సూచనలమెరకు మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి నెలలు నిండిన గర్భిణులను 108 అత్యవసర వాహనాల ద్వారా ఏటూరు నాగరం ప్రభుత్వ ఆసుపత్రి కి వారికీ వరదలు వలన వచ్చు సమస్యలు గురించి చెప్పి వరదలు వచ్చే సూచనలూ ఉన్నది కాబట్టి ముందస్తు చర్యలలో భాగంగా వరదల మంపు ప్రాంతాల నుండి వెంకటాపురం వైద్య శాలకు అత్యవసర వాహనాల ద్వారా ముకునూరుపాలెం,నుండి- రెండు కలిపాక నుండి-రెండు రామచంద్రపురం నుండి -రెండు పాత్రపురం నుండి ఒక్కరు, అంకన్నగూడెం నుండి-రెండు నీ సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తుగా చర్యల వలన వరదల ద్వారా వచ్చే నష్టాన్ని ముందుగా నివరిచినన్నట్టు అవుతుంది అని.తెలిపరిచిచారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్



చందుర్తి జులై 20(నిజం న్యూస్): ఇటీవల మరణించిన చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన గోలి లచ్చవ్వ, గోలి దేవయ్య, బొడ్డు దేవయ్య, పెంట రామయ్య, జోగపూర్ గ్రామానికి చెందిన అందాసు మల్లయ్య, బైరి పెద్ద రాములు, నాగం శంకర్ కిష్టంపేట గ్రామానికి చెందిన సుకినే మంగ కుటుంబ సభ్యులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు..

# వన్ టైం సెటిల్మెంట్ కింద రైతు రుణమాఫీ

**- రైతులతో ముచ్చటించిన ప్రభుత్వ విప్**
**- రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**



చందుర్తి జులై 20(నిజం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొన్నటి రోజున చేసిన రైతు రుణమాఫీ పట్ల రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.. శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని రైతులతో సరదాగా ముచ్చటించారు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రుణమాఫీ అయ్యాయని మళ్లీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రుణమాఫీ జరిగిందని ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..... రైతు రుణమాఫీ పట్ల ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుంది.. దేశ చరిత్రలో భారతదేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక మోడల్ కాబోతుంది.. గతంలో గుజరాత్ మోడల్ అన్నారు నేడు తెలంగాణ మోడల్ కాబోతుంది. రైతుల ఖాతాలో ఏకకాలంలో రైతు రుణమాఫీ జరగడం పట్ల రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.. గతంలో వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు యూపీఐ చైర్ పర్సన్ గా సోనియాగాంధీ ఉన్నప్పుడు వన్ టైమ్ సెటిల్మెంట్ అయ్యాయి.. మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి హయాంలో వన్ టైం సెటిల్మెంట్లో రైతులకు రుణమాఫీ అయింది.. ఒక రైతు 80 000 మరొక రైతు 75000 రుణమాఫీ అయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు రుణమాఫీ కింద రాష్ట్రంలో సుమారు 7000 కోట్లు 1,00,000 లోపు రుణం తీసుకున్న రైతులకు 11.50 లక్షల పైచీలకు,సిరిసిల్ల జిల్లా పరిధిలో 23వేల మంది, వేములవాడ నియోజకవర్గ పరిధిలో 11 వేల పై చిలుకు మంది రైతులకు 136 కోట్లు మాఫీ చేయడం జరిగింది. ఆనాడు వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి తుక్కగుడా మహాసభలో శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు ఈరోజు రుణమాఫీ చేయడం జరుగుతుంది..మొన్నటి రోజున రూపాయి నుంచి లక్ష రూపాయలు లోపు రుణమాఫీ చేయడం జరిగింది. ఈ నెలాఖరులోగా లక్ష నుంచి 1,50,000 లోపు రుణమాఫీ చేయడం జరుగుతుంది తదుపరి ఆగస్టులో 1,50,000 నుంచి 2 లక్షల్లో రుణమాఫీ చేయడం జరుగుతుంది.. ఈ రుణమాఫీ ద్వారా మరోసారి రైతులకు కాంగ్రెస్ పార్టీపై ఉన్న ప్రేమ నిరూపించింది.. ఇచ్చిన మాట తప్పకుండా రైతులకు రుణమాఫీ చేసాం. గ్రామాల్లో ఊరేగింపుగా రైతు వేదికల వద్దకు వెళ్లడం చూస్తుంటే దసరా రోజు జంబి గద్దెకు వెళ్లడం గుర్తుకు వస్తుంది.. కొందరు రైతులు తమకు మాఫీ కాలేదు అంటున్నారు.. వారికి కూడా మాఫీ అవుతుంది.. మా ముఖ్యమంత్రి చెప్పినట్లుగా రైతై ఉండి రైతుకు భూమి ఉండి పాస్ పుస్తకంపై రుణమాఫీ పొందడమే అర్హతగా పరిగణిస్తాం.. మాఫీ కానీ,పేర్లు తప్పిపోయిన రైతులకు గ్రీవిన్స్ సెల్ ద్వారా అర్జీలు స్వీకరించి మాఫీ చేస్తాం.. నేడు రైతుబంధును రైతు భరోసాగా మార్చి నిజమైన రైతులకు రైతు భరోసా అందజేస్తున్నాము.. గతంలో రైతుబంధు పేరిట గుట్టలకు చెట్లకు వాగులకు వంకలకు అనర్హులకు రైతుబంధును కట్టబెట్టింది.. రైతు సోదరులారా రైతు భరోసా కూడా పెట్టుబడి సహాయం కింద అందజేస్తాము.. రేషన్ కార్డు నిబంధన కేవలం కుటుంబ గుర్తింపు కోసం మాత్రమే..రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

# సరస్వతి, శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హరితహారం కార్యక్రమం




తంగళ్లపల్లి, జూలై 20, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం కేంద్రంలో శ్రీ సరస్వతి, శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని జులై 3, 2015 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, హరిత హారమునకు తెలుగులో అర్థము పచ్చని దండ అని చెప్ప వచ్చని, 24శాతం అడవుల శాతాన్ని 33 శాతంగా పెంచడానికి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, చెట్లను పెంచడం మూలంగా వర్షాలు బాగా కురుస్తాయి చెట్లు కార్బన్డయాక్సైడ్ తీసుకుని మనకు కావాల్సిన ఆక్సిజన్ను ఇస్తాయి వాహనాల పొగ నుండి వెలువడు కార్బన్ మోనాక్సైను తీసుకొని చెట్లు ఆక్సిజన్ ఇస్తాయని, చెట్లను నరకకుండా మానవ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్లాంటే ట్రీ ప్లాంటే లైఫ్ ప్లాంటే ట్రీ సేవ్ ఎన్విరాన్మెంట్ సేవ్ ఎ నేచర్ అని స్లొగన్స్ పిల్లలు ఇవ్వడం జరిగిందని, కరోనా వ్యాధి ప్రబలి నప్పుడు అప్పుడు ఆక్సిజన్ కొరత ఏర్పడి చాలా మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, కాబట్టి అటు వంటిది పునరావృతం కాకుండా మళ్లీ అందరూ కూడా చెట్లు నాటి మానవ మనుడకు ముప్పుకు లేకుండా చూసుకో వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలియ జేసారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ సందీప్ వాణి సరిత కీర్తన సౌజన్య సౌమ్య వనిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# జిల్లా లేబర్ అఫీసర్లని సన్మానించిన బిల్డింగ్ వాల్ పెయింటర్ హెల్పర్ అసోసియేషన్ సభ్యులు



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 20, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా లేబర్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ కరీంనగర్ ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా, అలాగే నూతన లేబర్ ఆఫీసర్ ని సిరిసిల్ల బిల్డింగ్ వాల్ పెయింటర్ హెల్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సంఘ సభ్యులు కలిసి రఫిని సిరిసిల్ల జిల్లాకు తన నాలుగేళ్ల సర్వీసులో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ, ప్రతి ఒక్క కార్మికుడికి అందుబాటులో ఉన్నారని ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా కలిసి అభినందనలు తెలపడం జరిగింది. అలాగే నూతన లేబర్ ఆఫీసర్ కి సన్మానం చేయడం జరిగింది. నూతన లేబర్ ఆఫీసర్ గారు ప్రతి ఒక్క లేబర్ కి అందుబాటులో ఉండాలని ఆశిస్తూ, తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు సంకినేని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆకారపు సుధాకర్, గౌరవ కార్యవర్గ సభ్యులు అవధూత శ్రీహరి, దిలీప్,సంపత్, అనిల్, స్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు18వేల రూ వేతనం అందించాలి




**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 20, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల బివైనగర్ లోని కామ్రేడ్ అమృతలాల్ శుక్లా కార్మిక భవనం - సిఐటియు జిల్లా యూనియన్ అధ్యక్షుడు మల్యాల నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులను జిల్లాలో విజయవంతం చేయడం కోసం చర్చించి కార్యాచరణ రూపొందించు కోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరై మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్మికులకు నెలల తరబడి రావాల్సిన వేతనాలు అందించాలని, సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిన ఫలితంగా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక ఫండ్ 150 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, అందులో మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో 736 మంది కార్మికులకు గాను 4 కోట్ల19 లక్షల రూపాయలు రావడం జరిగిందని, పెండింగ్ బకాయిలు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్మికులందరి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూనే, ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులను దారి మళ్లించకుండా కార్మికుల పెండింగ్ వేతనాలు కోసం ఉపయోగించి వెంటనే కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని కోరారు. అదే విధంగా గ్రామ పంచాయతీ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపు, మల్టీ పర్పస్ విధానం రద్దు, ప్రమాద బీమా సౌకర్యం, కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ తదితర అంశాలపై ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్కొలు మల్లయ్య, బుర్ర శ్రీనివాస్, అంజయ్య, గంగరాజు, మహేష్, శేఖర్, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలు




చెన్నరావుపేట్ రిపోర్టర్ జులై 20(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబం నుండి వచ్చిన ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి రైతుల కష్టసుఖాలు తెలుసుకొని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన వ్యక్తి రేవంత్ రెడ్డి. ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారని ఏకధాటిగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు తెలివితక్కువ ఆలోచన విధానాలతో చిల్లరగా వేకిలి మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సహకార సంఘం డైరెక్టర్ దొంతర బోయిన కొమ్మాలు,అంబాల రవి, మెరుగు రాజు, పింగిలి రజనీకర్ రెడ్డి ,గంధం బాలరాజు, కొంకాల భద్ర స్వామి, గంధం లెనిన్ ,బిట్ల శ్రీనివాస్ ,జరుపుల ప్రవీణ్, వంగపండ్ల రాజు, ఇండ్ల సునీల్, సుభాష్ కొర్ర బద్రు ,తండా రమేష్, బెల్లి రాజు ,కేతిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



గంభీరావుపేట, జూలై20, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల మున్నూరు కాపు సంఘం పటేల్ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ తో పాటు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**- ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ విజ్ఞప్తి:**




రాజన్న సిరిసిల్ల కలెక్టరెట్, జూలై 20, (నిజం చెపుతాం)ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందు బాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐడీఓసీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజా పాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజా పాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటు పాట్లు ఉంటే సరి చేయించుకో వచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం10గంటల 30ని నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పీజీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకుని రావాలని సూచించారు. కలెక్టర్ వెంట డిపిఅర్ఓ వంగరి శ్రీధర్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఈవిఏం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్



నిర్మల్ బ్యూరో జులై 20(నిజం చెపుతాము ప్రతినిధి) కలెక్టర్ కార్యాలయము సమీపములో ఈవిఏం గోదాము ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆయా పార్టీ ల నాయకులతో కలసి పరిశీలించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్ ఈడీ ఏం నదిం వివిధ పార్టీల నాయకులు శ్రవణ్ రెడ్డి, రమేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఎడతెరపు లేని వానలకు పొంగిపొర్లుతున్న వాగులు



**- రోడ్లపైకి వరదనీరు .. నిలిచిపోయిన రాకపోకలు**
**- వరద నీటిలో రాళ్ల గూడెం పాఠశాల**

చర్ల జూలై 20 (నిజంన్యూస్) గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడాపైరుపులేని వానలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి గొంపల్లి గ్రామ శివారి లోని ఈత వాగు పొంగిపొర్లట్నంతో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరుకుంది దీంతో కొత్తపల్లి లింగాపురం గొంపల్లి చర్లకు రాకపోక లో నిలిచిపోయాయి రాళ్ల గూడెం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోకి వరద నీరు భారీగా చేరు కొంది దీంతో తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ అక్కడకు చేరుకొని మోటార్ల ద్వారా వరద నీరును తొలగించేందుకు చర్యలు చేపట్టారు దుమ్మగూడెం మండలం పెదనల్లిబల్లి వద్ద వరద నీరు రోడ్డు పైకి రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీటిలో ఎవరు దిగకుండా ఈత వాగు వద్ద సిఐ రాజు వర్మ. ఎస్సై నర్సిరెడ్డి నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## చేపల వేటకు వెళ్లి.. వ్యక్తి గల్లంతు

**- సున్నం బట్టి వద్ద.. మృతదేహం లభ్యం**




చర్ల జూలై 20 (నిజం న్యూస్) చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతైన ఘటన వెలుగులోకి వచ్చింది వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన బానారి పగిడద్ద రాజు( 55)గోదావరి కి చేపల వేటకు వెళ్ళాడు. తెప్పపై వేటాడుతున్న తరుణంలో అదుపుతప్పి గోదారిలో పడిపోయిన సంఘటన శు క్రవారం చోటు చేసుకుంది సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ నిరాశ చెందారు మృతదేహం దుమ్మ గూడెం మండలం సున్నబట్టి వద్ద చేపల వేటకు వెళ్ళిన వెంబడి అర్జున్ రావు ఆధ్వర్యంలో మృత దేహం లభ్యమైనట్లు తెలుస్తోంది

## మధిర లేబర్ ఇన్సూరెన్స్ ఆఫీసర్లను కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు



మధిర (నిజం చెప్తా న్యూస్ సత్తుపల్లి కాన్సెన్సీ) ఖమ్మం జిల్లా మధిర లేబర్ ఇన్సూరెన్స్ ఆఫీసర్లను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు మరియు తల్లాడ మండల జనరల్ సెక్రెటరీ మరియమ ఇన్సూరెన్స్ ఆఫీసర్ తో ఒక ఐదు నిమిషాలు పాటు లేబర్ ఇన్సూరెన్స్లో చాలా అవ్వక తవకలు జరుగుచున్నయి సార్ ని ం ు ే వ ద ు క ు అందలిసినటువంటి ఇన్సూరెన్స్ కూడా అందటం లేదు ప్రభుత్వము ప్రకటించే ఏ స్కీములో కూడా నిరుపేదలకు అనటం లేదు అందుచేత మీరు గమనించి లేబర్ ఇన్సూరెన్స్ కట్టేది నిరుపేదలు హమాలీ పనిచేసేటువంటి తాపీ మేస్త్రి కూలి పని చేసేవాడు కానీ ఇప్పుడు ఇన్సూరెన్స్ కట్టేది కోట్లకు అధిపతులు అందుచేత మీరు గమనించి ఇన్సూరెన్స్ ఎవరికి వర్తించదు వారిని తీసుకోండి లేబర్ కి గవర్నమెంట్ ప్రకటించే ఏ స్కీములో కూడా ద్వి పేదలకు అందడం లేదు అందుచేత మీరు దీనిని గమనించి నిరుపేదలకు అందేలా చేయాలని ప్రజలు కోరుకుంటున్నా రూ

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాచలం జూలై 20( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎడతెరపిలేని వర్షంలో ఎమ్మెల్యే భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రజల సమస్య లను తెలుసుకునేందుకు భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. శనివారం పట్టణంలోని కాలనీలో ప్రజలు ఎడతెరపిలేని వర్షాలతో పాటు తల సమస్యలతోసతమతమవుతున్నారని స్థానిక నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకోవడంతో ఎమ్మెల్యే వెంకట్రావు ఆయా ఎడతెరపు లేని వర్షంలో గొడుగు పట్టుకుని ఆయా కాలనీలో పర్యటించి ప్రత్యక్షంగా సమస్యాత్మక ప్రదేశాలను పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులకు ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అనంతరం గోదావరి వరద ఉధృతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లోతట్టు, ముంపు ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద తీవ్రతను బట్టి అధికారుల సూచించిన సమయంలో పునరావాస కేంద్రాలకుచేరుకోవాలని ఆయన సూచించారు. మండల సంబంధితఅధికారులుపాల్గొన్నారు. ప్రజా సమస్యలపై సకాలంలో స్పందిస్తూ.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు ను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్ కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, ఒగ్గే రమణా, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, బెతంపుడి భరత్, పిట్టల రాజు, జమిర్, మహిళ నాయకురాలు సాయి కుమారి, పిట్టల లక్ష్మి కాంతం తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో తెలంగాణ జెండా ఎగరేయాలి

**- జాతీయ స్థాయి పరీక్షల్లోనూ మన సత్తా చాటాలి**
**- "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" తో సివిల్స్ ఆశావహులకు చేయూత**





జిల్లా ప్రతినిధి: జులై 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సహకారంతో వినూత్న పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కసివిల్స్ మెయిన్స్ రాసే అర్హులందరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకం ఈ ఏడాది నుండే అమలు2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులు హాజరుసివిల్స్ ఆశావహులకు ప్రోత్సాహక పథకం ప్రారంభించడంపై పలువురి హర్షం సింగరేణి భవన్, జులై 20, 2024 సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన తెలంగాణ అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం ఉదయం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణకు చెందిన 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ పోరాటం జరిగిందని.. ఎందరో యువత త్యాగాల పునాదులపై సొంత రాష్ట్రం కల సాకారమైందన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే తెలంగాణ యువతలో ప్రతిభకు కొరవ లేదని.. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తెలంగాణ సత్తాను చాటాలన్నారు. ముఖ్యంగా సివిల్స్ లోనూ ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సహకారంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష లో విజయం సాధించిన వారు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణ నుంచి సివిల్స్ లో ఎక్కువ మందికి ప్రాతినిధ్యం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2023లో సివిల్స్ విజేతలుగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన వారు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం అభ్యర్థులకు వ్యయప్రయాసలతో కూడిన అంశమన్నారు. అలాంటి వారికి ఆర్థిక తోడ్పాటును అందించడం ద్వారా వారి ఇబ్బందులను కొంత దూరం చేయాలన్న మంచి లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సింగరేణి తరఫున దీన్ని చేపట్టడం అభినందించదగిన విషయమన్నారు. అదే సమయంలో ఈ ఏడాది సివిల్స్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 40 మంది అభ్యర్థులు, ప్రస్తుతం సివిల్స్కు సన్నద్ధం అవుతున్న వారు కూడా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. తెలంగాణలో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందనడానికి ఈ ప్రారంభించిన కార్యక్రమమే గొప్ప నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. తాను సివిల్స్ లో చేరిన తొలినాళ్లలో ముఖ్యమంత్రిని కలవడానికి రెండేళ్ల సమయం పట్టిందని గుర్తుచేసుకున్నారు. నేడు సివిల్స్ లో విజేతలుగా నిలిచిన తెలంగాణ బిడ్డలను అభినందించేందుకు.. అలాగే సివిల్స్ రాస్తున్న యువతకు ఆర్థిక చేయూత ఇచ్చి ఆశీర్వదించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులంతా రావడం గొప్ప విషయమన్నారు. సివిల్స్ విజేతలు తమ నడవడిక తో పేదలకు ఎప్పుడూ సేవకులుగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతోపన్యాసం చేస్తూ.. తాను సివిల్స్కు ప్రిపేర్ అయ్యే సమయంలో కోచింగ్ కోసం 2 వేలు లభించక ఇబ్బంది పడ్డానని.. అలాగే రూ.50 విలువ చేసే పుస్తకం కొనుగోలుకు వారం రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలాంటి ఇబ్బందులను దూరం చేసి తెలంగాణ నుంచి వీలైనంత ఎక్కువ మందిని సివిల్స్లో విజయం సాధించేలా ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో సింగరేణి తరఫున భాగస్వామిగా ఉండటం ఆనందకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.2023 లో ఎంపికైన సివిల్స్ అభ్యర్థులకు అభినందనలు.. జ్ఞాపికల బహూకరణ2023 లో తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ కు ఎంపికైన 35 అభ్యర్థులను, ఐఎఫ్ఎస్ కు ఎంపికైన ఆరుగురిని ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ యువకులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ నుండి మరింత మంది సివిల్స్ కు ప్రయత్నించాలని అటువంటి వారికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా చిరు చేయూత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా చాలా మంది సివిల్స్ ఆశావహుల్లో కొంత ఆర్థిక భరోసా నిస్తుందని, తమ సివిల్స్ లక్ష్యంపై దృష్టిసారించేందుకు దోహదపడుతుందన్నారు. ఇంత మంచి పథకానికి రూపకల్పన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణు గోపాల్ రావు, ఎంపీలు రామసహాయం రఘురామ్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు,కె ప్రేమ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మట్టా రాగమయి,కనీస వేతనాల కమిషన్ ఛైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సీఎంవో సెక్రటరీ మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**పథకం విశేషాలు..**

**- ప్రతీ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు 50 వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నట్లు అంచనా.**

**- వీరిలో ప్రాథమిక పరీక్ష లో దాదాపు 250 నుంచి 300 మంది ఉత్తీర్ణత సాధిస్తున్నారు.**

**- తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యుఎస్ లో అర్హులందరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది.**

**- ప్రిలిమినరీ పరీక్షలు పాసైన అభ్యర్థులు ఆర్థిక ప్రోత్సాహకం కోసం సింగరేణి సంస్థ వెబ్ సైట్ లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.**

**-చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్**

## సమత జడ్జి మెంట్ ప్రకారమే నియామకాలు జరగాలి

**- మణుగూరు ఆదివాసీ జేఏసీ డిమాండ్**
**- ఏజెన్సీ ప్రాంతంలో 1997 సమత జడ్జిమెంట్ ను అమలు చేయాలని చట్టం చెపుతున్నా పట్టింపులేని సింగరేణి అధికారులు**
**- సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం ఆదివాసీలకే ఉద్యోగ ఉపాధి ఇవ్వాలి**
**- సుప్రీం కోర్టు తీర్పు కు వ్యతిరేకంగా నియామకాలు జరిగితే సంబంధిత సింగరేణి అధికారులపై కోర్టులో కేసులు నమోదు చేపిస్తామన్న ఆదివాసీ జేఏసీ**



జిల్లా ప్రతినిధి: జులై 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి స్కూల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలు సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారంగా స్థానిక ఆదివాసీలకు, ల్యాండ్ లూజర్స్ కి మాత్రమే ఇవ్వాలని ఆదేశాలు ఉన్నాయి. సమత జడ్జిమెంట్ (1997) చట్ట ప్రకారం అమలు చేస్తూ ఆదివాసీలకు, ల్యాండ్ లోజర్ లకు మాత్రమే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు, పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం చెబుతున్న స్థానిక సింగరేణి అధికారులు మాత్రం ఏ చట్టాలను పట్టించుకోకుండా.. వారికి నచ్చినట్లుగా ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని, గతంలో (12-07-2024) న డెమో ఇంటర్వ్యూలో కేవలం దొడ్డిదారిన సెటిల్మెంట్ చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే డెమో నిర్వహించడం జరిగిందని, ఆరోపణలు వెల్లువెత్తగా.. జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవడంతో.. నిర్వహించిన డెమో లను రద్దు చేశారు. కానీ అధికారం హోదా ఉన్నంతసేపు బుద్ధి మరదన్నట్లుగా.. మళ్ళీ వారి అభ్యర్థులకే ఇవ్వడం కోసం రహస్య చర్చలు జరుపుతూ.. ఆదివాసీలకు మొండిచెయ్యి చూపిస్తున్నారని ఆదివాసీ నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. అందుచేతనే నాడు సెలెక్టెడ్ అభ్యర్థుల వివరాలు రహస్యంగా ఉంచారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విధముగా డబ్బుకు అమ్ముకుంటే విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకమే.! మళ్ళీ ఆ ఇద్దరి సమక్షంలోనే డేమోలు నిర్వహిస్తే.. విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, ఆ ఇద్దరి ప్రమేయం లేకుండా.. ఇతర సింగరేణి ఉన్నత స్థాయి అధికారుల సమక్షంలో.. సమత జడ్జిమెంట్ ప్రకారం నిర్వహించాలని, ఏజెన్సీ చట్టాలకు అనర్హులైనటువంటి గిరిజననేతరుల దరఖాస్తులు స్వీకరించకూడదని మణుగూరు ఆదివాసీ జేఏసీ తరపున సింగరేణి ఎస్.ఓ. టు జి. ఎం. కు దరఖాస్తు ఇవ్వడంమైనది. చట్ట ప్రకారం అమలు చేయని పక్షాన సంబంధిత సింగరేణి అధికారులపై కోర్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర, ఉపాధ్యక్షులు పూనెం రమేష్ దొర, గనిబోయిన ముత్తయ్య, సెక్రెటరీ పూనెం నాగరాజు, శ్రీను తదితరులు హాజరవ్వడంమైనది.

## అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గిరిజన క్రీడాకారునికి ఆర్థికంగా తోడ్పడగలరు

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.**



భద్రాచలం జూలై 20 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా, వాజేడు మండలం, ఇప్పగూడెం కు చెందిన మోడెం వంశీ పొట్టకూటి కోసం కూలీ చేసుకుంటూ 2016లో జామాయిల్ నర్సరీలో పనికి చేరిన, అతనిలోని ప్రతిభను గుర్తించిన భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ మరియు సహాయ సహకారాలతో నేడు అంతర్జాతీయ స్థాయికి వెళ్లి జూనియర్ విభాగంలో యూరప్ ఖండంలోని మాల్టా దేశం లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యంవహిస్తున్నాడు. అందుకుగాను పోటీలకు ఎంపికైన ప్రతి అభ్యర్థి రాను పోను విమానయాన, వసతి, భోజనం ఖర్చులకు 2,10,000 రూపాయలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసి ఉంటుంది. ఇతని ప్రతిభను గుర్తించిన ఐటీడీఏ పీవో బి రాహుల్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇంకా 1,10,000 ఫీజు రూపేనా చెల్లించవలసి ఉండగా అభ్యర్థి యొక్క వీసా మరియు, అతని ఖర్చుల నిమిత్తం 40,000 రూపాయలకూడాకలుపుకొని1,50,000 రూపాయలు అవసరం ఉన్నది. జామాయిల్ నర్సరీలో దినసరి కూలీ నుండి యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్తున్న మన గిరిజన ముద్దుబిడ్డ అయిన మోడెం వంశీని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, స్వచ్ఛంద సంస్థలు,క్రీడాభిమానులు, ప్రవాస భారతీయులు, పట్టణ ప్రముఖులు ఆదుకొని అతనికి విరాళాలు ఇచ్చి మన భద్రాద్రి జిల్లా మరియు, భద్రాచలం పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే అవకాశాన్ని కల్పించవలసిందిగా భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున మీ అందరినీ కోరుకుంటున్నాము. మోడెం వంశీ ఫోన్ పే అండ్ గూగుల్ పే నెంబరు 8074581584 కు మీ సహాయసహకారాలుఅందించగలరు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ ఆర్థోపెడిక్ డాక్టర్ తేజ,తాంత్ర నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నాయకులు సైతం ప్రజలకు సహాయ సహకారాలను అందించాలి

**- సిపిఎం పార్టీ మండలం అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు**



భద్రాచలం జులై 20 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం.గోదావరి వరదల నేపథ్యంలో ముంపు ప్రభావిత, లోతట్టు ప్రాంతాల ప్రజలను పరిస్థితుల మేరకు పునరావాస కేంద్రాలకు తరలించాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వస్తున్న నేపథ్యంలో బూర్గంపాడు మండల పరిధిలోని లోతట్టు, వరద ముంపు ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సిపిఎం పార్టీ కోరుతుందన్నారు. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలకుఎప్పటికప్పుడుసమాచారం తెలియజేసి,పునరావస్థ కేంద్రాలకు తరలించాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని అదేవిధంగా రాజకీయ పార్టీ నాయకులు కూడా లోతంటూ ప్రజలకు సహకరంచే విధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎస్పీ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే




భద్రాచలం జులై 20 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు వీలుగా "గ్రీవెన్స్ డే" ను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.కావున ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ నేరుగా తెలుపుకోవడానికి ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అందుబాటులో ఉండనున్నారు.

## ప్రాజెక్టు భారీ వరద నీరు.. 25 గేట్లు ఎత్తివేత

**- 1.27.717క్యూసెక్కుల నీరు విడుదల..**



చర్ల జూలై 20 ( నిజం న్యూస్) మండలంలోని పెద్ద మిడిసి లేరు తాలి పేరు కు గత నాలుగు రోజులుగా చతీష్ గడ్ ప్రాంతంలో కురుస్తున్న వానలకు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతుంది దీంతో అప్రమత్తమైన అధికారులు 25 గేట్లను ఎత్తివేసి 1.27.717 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి ప్రాజెక్టు అధికారి ఈఈ. రాంప్రసాద్. డిఈ .తిరుపతి.ఎఇ.లు శ్రీనివాస్ ఉపేందర్ తెలిపారు దీంతో తాలి పేరు ఉగ్రరూపం దాల్చింది తేగడ లో లెవెల్ వంతెన వద్ద నిలువెత్తు కెరటాలు లేస్తున్నాయి. హై లెవెల్ వంతెన పై నుండి కెరటాలను . ప్రజలు తిలకిస్తున్నారు

## హాస్పిటల్ లో వైద్యుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు.

తల్లాడ కల్లూరు బియ్యం బంజర్ వేంసూరు సత్తుపల్లి (నిజం చెప్తా న్యూస్ సత్తుపల్లి కాంసెన్సీ) అధికారులకు హాస్పటల్ వైద్యులకు సిబ్బందికి ప్రజలు తెలియజేయునది ఏమనగా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి హాస్పిటల్లో ప్రతి ఒక్క హాస్పిటల్లో జిల్లా హాస్పిటల్ లో ప్రతిరోజు ఏదో ఒక విష్ యు జరుగుతూనే ఉంటుంది జబ్బు చేసి డబ్బు లేక గవర్నమెంట్ హాస్పిటల్ కి పేషెంట్ వెళుతుంటే డాక్టర్లు సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో పట్టించుకోవడం లేదు డాక్టర్లు వారి పనులు వారే ఉంటున్నారు సిబ్బంది కూడా సెల్ ఫోన్ చూసుకుంటూ పోయిన పేషెంట్ ని ఏ ఒక్కల్లో కూడా పట్టించుకోవడం లేదు ఒకవేళ గట్టిగా అడిగితే ఎక్కడ మందులు లేవు ఖమ్మం హాస్పిటల్ కి వెళ్ళండి అని చెప్పుచున్నారు ఆ చెప్పే విషయం కూడా వెంటనే చెప్పటం లేదు పది నిమిషాలకు 20 నిమిషాలకు ఫోన్ చూసి మరీ చెబుతున్నారు అందుచేత గవర్నమెంట్ పెద్ద ఆస్పటల్ లో కూడా ఇదే పరిస్థితి జరుగుతుంది అందుచేత డిఎంహెచ్ గారికి తెలియజేయునది మరియు అధికారులకు తెలియజేయునది ప్రభుత్వం వారికి తెలియజేయునది గవర్నమెంట్ హాస్పటల్ లో పనిచేస్తున్న వైద్యులకు సిబ్బందికి మీరు గట్టిగా చెప్పవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు ప్రజలను ఎట్టి పరిస్థితుల్లో వైద్యులు సిబ్బంది పట్టించుకోవడం లేదు సెల్ఫోన్ చూసుకుంటూ ఉంటున్నారు దయచేసి వైద్య సిబ్బందిని ప్రతి ఒక్క హాస్పిటల్లో చెకింగ్ చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు

## 108వాహనంలో గర్భిణీ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**- పురుడుపోసిన 108 సిబ్బంది**

జూలై 20(నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం జూలూరుపాడు మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డ మానస అనే నిండు గర్భిణీ స్త్రీకి అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో విషయం తెలుసుకున్న ఆశ వర్కర్ విజయ108 కి ఫోన్ చెయ్యగా జూలూరుపాడు108 సిబ్బంది హుటాహుటినవెళ్లి జూలూరుపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మానస కు నొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ఆశ వర్కర్ విజయ సహాయంతో ఈఎంటి రవి పురుడుపోశాడు(డెలివరీ) చేసాడు,మానస పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నారు సకాలంలో స్పందించి పురుడు పోసిన108సిబ్బంది ఈఎంటి రవి,ఆశ వర్కర్ విజయ,పైలెట్ తడికమల్ల శ్రీను కు మానస కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ లైన్లను పరిశీలించిన విద్యుత్ శాఖ ఏడి





జూలై 20 (నిజం చెపుతాం న్యూస్): వైరావైరా నియోజకవర్గ పరిధిలో వైరాఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సూచనల మేరకు ఎండిఓ ఆఫీస్ ఏరియా విద్యుత్ లైన్లను పరిశీలించిన విద్యుత్ శాఖ ఏడి,ఏఈ వైరా మున్సిపాలిటీ పరిధిలోని13వ వార్డు ఎండిఓ ఆఫీస్ చుట్టుపక్కల విద్యుత్ తీగల లైన్లను,టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు తో,వైరా విద్యుత్ శాఖ ఏడి బి రామకృష్ణ, ఏఈ,ఎస్ఎస్ కుమార్,ఫోర్ మెన్ కే శ్రీనివాసరావు,లైన్మెన్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ తదితర బృందం పరిశీలించడం జరిగింది అనంతరం అక్కడి ప్రజలకు ఏడి బి రామకృష్ణ పలు సూచనలు చేశారు వర్షాకాలంలో ప్రజల అప్రమత్తంగా ఉండితగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే విద్యుత్ వల్ల కరెంటు షాకులు సంబంధించి ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలియజేశారు తొందర్లోనే ఇంటికి అనుకుని ఉన్న విద్యుత్ వైర్లను షిఫ్టింగ్ చేస్తామని అక్కడ ప్రజలకు హామీఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్లసంతోష్,బండ్ల కృష్ణ,షేక్ పాషా,చుట్టుపక్కల ప్రజానీకం పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట



గ్రామపంచాయతీ,రాచబండ్ల జూలై 20 నిజం చెపుతాం న్యూస్ వైరా వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలం కోయగూడెంలోఅంగన్వాడి సూపర్వైజర్ శకుంతల, అంగన్వాడీ టీచర్స్%డ%హెల్పర్స్ ఆధ్వర్యంలోచివరి రోజు కార్యక్రమం నిర్వహించారు పాఠశాల ఉపాధ్యాయ బృందం,అంగన్వాడి టీచర్లు విద్య,సుజాత,రమాదేవి, రుద్ర,బేబీ,మణి,రుక్మిణి, గర్భిణీలు,బాలింతలు,పిల్ల తల్లులు కార్యక్రమంలో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## వరద జాగ్రత్తలు పాటించాలి

### పొదెం వీరయ్యచైర్మన్ తెలంగాణ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అభివృద్ధి కార్పొరేషన్



భద్రాచలం జూలై 20 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగంవరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పేర్కొన్నారుభద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట స్లూయిస్ లను పటిష్టంగా ఉంచాలని,మోటార్లు,ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారుజిల్లా అధికార యంత్రాంగం గోదారి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఆయా గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వివిధ టాబ్లెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారుఅత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లను కూడా అయప్రాంతాల్లో ఉంచాలని పేర్కొన్నారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా పశు వులనుగోదావరిదాటించవద్దని, మనుషులు కూడా వాగులు, వంకలు దాటవద్దని, చేపలు పట్టడానికి వెళ్లడం, ఈత కొట్టడం తదితర వాటిని ఆపివేయాలని, గోదావరి పొంగుతున్న నేపథ్యంలో తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారుఎంతటి పెద్ద వరదలు వచ్చినా, ప్రజలను అన్ని విధాల ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరు కూడా బయోందనులకు గురికావలసిన అవసరం లేదన్నారు.

## ఆర్మీ జవాన్ తేజవత్ బాలాజీ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించిన శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్





జూలై 20(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన తేజావత్ బాలాజీ ఆర్మీలో పది సంవత్సరాల పైన ఉద్యోగం దేశం కోసంసేవచేస్తూ మంచు కొండల్లో రాత్రింబవళ్లు తేడా లేకుండా కుటుంబ సభ్యులను భార్యపిల్లలను విడిచిపెట్టి దేశం కోసం పాటుపడిన సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన బాలాజీ అనారోగ్య సమస్యతో హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు వారి ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రార్థిస్తూ బాలాజీ పార్థివ దేహాన్ని పులామాలతో నివాళి అర్పించారు సైనికలాంచనాలతో దాహన సంస్కారాలు చేయడం జరిగింది అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చి పిల్లలతో మాట్లాడారు అక్కడికి వచ్చిన ఆర్మీ అధికారులతో మాట్లాడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు కార్యక్రమంలో ఆర్మీ జవాన్లతో పాటు మండల నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్



పెనుబల్లి, జులై 20(నిజం చెపుతాం ) సత్తుపల్లి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మాట్టాదయానంద్ శనివారం లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు, సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాలలోని గ్రామాల వారిగా 393 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 46 లక్షలు రూపాయలు విలువగల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు ద్వారా లబ్ధిదారులకు అందించారు, ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాం లోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు ప్రజలకు అందిస్తూ ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గం లోని 393 మంది లబ్ధిదారులకు ఒకే సారి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి కె దక్కిందని అన్నారు, కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులతో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పులాభిషేకం చేసారు, ఈ కార్యక్రమం లోపెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీనాయకులు సోమరాజు సీతారామారావు, గూడూరమాధవరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, రాజబోయిన కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, బొర్రాకోటేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాది రైతు పక్షపాతి ప్రభుత్వం... మాట ఇచ్చాము పూర్తి చేస్తాం



**- మాజీ మంత్రి అల్లోళ్ల ఇంద్రకరణ్ రెడ్డి**

నిర్మల్ బ్యూరో జులై 20(నిజం చెపుతాము ప్రతినిధి ) గతఅసెంబ్లీ ఎన్నికలలో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినం ఇప్పుడు పూర్తిచేస్తున్నామని మాజీమంత్రి అల్లోళ్ల ఇంద్రకరన్ రెడ్డి అన్నారు శనివారం రోజున ఆయన నివాసములో మీడియతో మాట్లాడుతూ ఏఐసీసీ సభ్యులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగారెండు లక్షల రుణమాపీ పూర్తి చేస్తున్నామని మాది రైతు పక్ష పాతి ప్రభుత్వమని ఆయన అన్నారు ఇచ్చిన 6 గ్యారంటీల్లో సగానికి పైగా గ్యారంటీలను అమలు చేస్తున్నామని త్వరలోనే మిగతా గ్యారంటీలు అమలు చేస్తామని ఆయన అన్నారు ఆసరా పెన్షన్లు 4000 పెంచుతూ ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి రైతు కూలీలకు 12 వేల రూపాయలు చెల్లిస్తామని సన్న రకం వడ్లు వేసిన రైతన్నకు క్వింటాల్కు 500 బోనస్ కూడా ఇస్తామని ఆయన తెలిపారు రైతు భరోసా కాస్త ఆలస్యమైనప్పటికిని త్వరలోనే వేస్తామని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముమ్మాటికి రైతు పక్షపతి ప్రభుత్వం అని ఆయన అన్నారు ఇచ్చిన హామీలే కాకుండా రాష్ట్ర ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని ఆయన అన్నారు మొదటి విడత రుణమాఫీలో 7000 కోట్లతో 11 లక్షల పైన రైతులకు రుణ విముక్తి లభించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు మిగతా రైతులకు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని రేవంత్ రెడ్డి గౌరవ ముఖ్యమంత్రివర్యులు మాఫీ చేస్తారని ఆయన అన్నారు ఏది ఏమైనా రేవంత్ సర్కారును నడిపించడంలో మేము ముందుంటామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాలలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూలై 20 నిజం న్యూస్ మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశాన్ని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగలోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరినీ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చినటువంటి ఇంటిపనిని తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పూర్తి చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్,సందీప్,కవిత,ఆది లక్ష్మి, వెంకటేశ్వరరావు,సిఆర్పీ జానకిరాములు,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిన్నారులు..





**- పోతురాజు విన్యాసాలతో నేత్రపర్వంగా ఊరేగింపు:జ్ఞాన్ ఓక్ పాఠశాల విద్యార్థులు**

పటాన్ చెరు జులై 20(నిజం చెపుతాం)జ్ఞాన్ ఓక్ స్కూల్ పాఠశాలల్లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిసరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా, విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు.అనంతరం బోనాలను నెత్తిన పెట్టుకున్న చిన్నారులు, మహిళా టీచర్లు నగర వీధుల్లో బోనాల ఊరేగింపు నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు , డప్పు దరువులతో ఈ ఊరేగింపు నేత్ర పర్వంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రెహాన్, ప్రిన్సిపాల్ నిసరుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉప్పొంగుతున్న లంకాసాగర్ ప్రాజెక్ట్ ను పరిశీలించిన రాష్ట్ర నాయకులు దయానంద్



పెనుబల్లి, జులై 20(నిజం చెపుతాం ) పెనుబల్లి మండలపరిధి లోని లంకాసాగర్ ప్రాజెక్ట్ ను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లంకాసాగర్ ప్రాజెక్ట్ లోకిభారీగా వరద నీరు చేరి, ప్రాజెక్ట్ అలుగు ప్రమాద స్థాయిలో పారుతుంది, ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లోకి చేరిన వరద నీటిని, అలుగు ను కొండ్రుపాడు, సూరయాబంజార, లో మట్టా దయానంద్ అధికారులు తో కలిసి ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితినిపరిశీలించారు,వరద నీటిని ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చూచనలు ఇచ్చారు,ఈ కార్యక్రమం లొ నీటి పారుదలశాఖ అధికారులు, పెనుబల్లి మండలకాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు , గూడూరు మాధవరెడ్డి,రాజబోయిన కోటేశ్వరావు,పసుమర్తి విశ్వనాథ్, పొట్లపల్లి వెంకటేశ్వరావు, బొర్రాకోటేశ్వరావు,వేంసూరు మండల,లంకాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది బదిలీ ప్రక్రియ నిలిపివేయాలి



**- ప్రభుత్వ వైద్యుల కొరతపై స్థానిక శాసనసభ్యులు స్పందించాలి**

**- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాచలం జూలై 20 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకవైపు సరిపోను వైద్యులు వైద్య సిబ్బంది లేక ఏజెన్సీ ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక చంద్రావు భవనంలో జరిగిన సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సమావేశంలో మచ్చ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వేధిస్తుందని ఆ ఫలితంగా ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందరిని ద్రాక్షలా మారిందని విమర్శించారు. ఒకవైపు వర్షాలు వరదలు ప్రారంభమై ఏజెన్సీవ్యాప్తంగా విష జ్వరాలు ప్రభలుతున్న తరుణంలో భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ఇతర ప్రాంతాల నుండి వైద్య నిపుణులు రప్పించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం ఉన్న వైద్యులను కూడా బదిలీ చేయటం దుర్మార్గమైన చర్యని అన్నారు. బదిలీలలో భాగంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి నుండి 12 మంది నర్సింగ్ సిబ్బంది వెళ్లిపోతే కేవలం ఒక్కరే భద్రాచలానికి వచ్చేందుకు సుముకతం చూపటం అంటే ఏజెన్సీ వైద్యంపై నీలి నీడల కమ్ముకుంటున్నాయి అన్న విషయం స్పష్టం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆసుపత్రి సిబ్బంది బదిలీలపై స్థానిక శాసనసభ్యులు స్పందించాలినాలుగు రాష్ట్రాలకు కేంద్రముగా ఉన్నటువంటి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించకుండా ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేస్తుంటే స్థానిక శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని మచ్చ ఆరోపించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ చైర్మన్ గా ఉన్న శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఈ విషయంపై జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో వైద్యులను వైద్య సిబ్బందిని నియమించేందుకు రాష్ట్ర మంత్రులతో మాట్లాడి ప్రభుత్వ వైద్యాన్ని గాడిలో పెట్టాలని కోరారు. 30 పైగా వైద్య పోస్టులు 35 నర్సింగ్ పోస్టులు ఖాళీలు ఉన్న ప్రభుత్వం వాటిని భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేస్తే 200 పడకల సామర్థ్యం గల ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ వరప్రదాయనిగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజాప్రతినిధులపై ఉందని అవసరమైతే అఖిలపక్ష పార్టీలను కలుపుకొని పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బందిని నియమించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని మచ్చ కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి వద్ద రోడ్డు ప్రమాదం



**ఒకరికి తీవ్ర గాయాలు**

నిర్మల్ బ్యూరో జులై 20(నిజం చెపుతాము ప్రతినిధి )నిర్మల్ జిల్లా బాసర ఐఐఐ టీ మూల మలుపు వద్ద శనివారం తెల్లవారు జామున బోధన్ నుండి టామాట లోడుతొ బాసర వైపు వస్తున్నటాటా మ్యాజిక్ ఎదురుగా వస్తున్నఆటో ను డీకొట్టడము తో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా బాధితుణ్ణి భైన్సా ఏరియా ఆసుపత్రి కి తరలించారు కేసును బాసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు





మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20 (నిజం చెపుతాం) చెన్నూర్ చెన్నూర్ పట్టణంలో గత రెండురోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెన్నూర్ పురపాలక పట్టణంలోని 3 మూడో వార్డులో కుమ్మరి బొగుడ వీధిలో సర్వర్ ఉన్నిసా బేగం కు చెందిన ఇంటి నెంబర్ 27-125 ఇల్లు కూలిపోయి నిర్వసులైనారు కూలిపోయిన ఇంటిని నిర్మించుకునే స్తోమత లేదు కావున కూలిపోయిన ఇంటి స్థానంలో ఇల్లు నిర్మించుటకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని బాధ్యురాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వేడుకుంది

# చేవెళ్ల పార్లమెంటు పరిధిలో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృతజ్ఞత సభ





శేరిలింగంపల్లి, 20 జులై ( నిజాం చెపుతాం ) : - కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని హామీలపై, స్థానిక సమస్యలపై ప్రజల తరఫున పోరాటం చేద్దాం...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈరోజు చందానగర్ డివిజన్ క్రిస్టల్ గార్డెన్స్ లో నిర్వహించిన రంగారెడ్డి(అర్బన్) జిల్లా కార్యవర్గ సమావేశం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కృతజ్ఞత సభలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి మరియు కంటెస్టెంట్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణి భూషణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి ,నరేష్ ,నరేందర్ రెడ్డి , ప్రేమ్ మహేందర్ రెడ్డి , రవీందర్ గౌడ్ , పవన్ సీనియర్ నాయకులు అశోక్ ,ప్రభాకర్ యాదవ్, నాగేశ్వర్ గౌడ్ ,వసంత్ యాదవ్ రామరాజు , బుచ్చిరెడ్డి,అరుణ్, నవతారెడ్డి , వినయ, సి.హెచ్ స్రవంతి, వరలక్ష్మి,గీతా రెడ్డి, పద్మ, వెంకట్, అజిత్, కేశవ్,విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో ముందుగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ముఖ్య నాయకుల చేత జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల వారి సమక్షంలో పలు తీర్మానాలను, ఆమోదించి భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకులతో తీర్మానాలను బలపరిపింపజేసి తరువాత పార్టీ తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యాచరణ గురించి కార్యకర్తలను ఉపన్యాసించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కృతజ్ఞత సభలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని పెంపొందించడానికి మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని వారి శ్రమ,పట్టుదల వలనే ఎన్నో సాధ్యం కానీ గొప్ప గొప్ప పనులు సుసాధ్యం అయ్యాయని కొనియాడుతూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన శేరిలింగంపల్లి ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననితెలిపారు, సభను ఉద్దేశించి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు మనము ఈ కార్యవర్గ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానాలలో ముఖ్యమైనవి 1, రాజకీయ తీర్మానం 2,జిహెచ్ఎంసి సమస్యలపై తీర్మాన%శీ% 3,ఇందిరమ్మ ఇండ్లపై తీర్మానం 4,రేషన్ కార్డులు, 5,మహిళా తీర్మానం, సంతాప సభలు 6,మండల కార్యవర్గ సమావేశాలు ఎలా జరుపుకోవాలో పలు విషయాలపై చర్చించుకుని ఎప్పటికప్పుడు సమస్యలపై ప్రజా పోరాటం చేస్తామని తెలుపుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలవాలంటే నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం లేకుండా ఈర్ష బేదాలకు పోకుండా అందరూ కలిసికట్టుగా పని చేసినట్లయితే నూటికి నూరు శాతం విజయం సాధిస్తామని తెలుపుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీ రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళా మోర్చా యువ మోర్చా డివిజన్లో వారి అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతన పై ఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి




శేరిలింగంపల్లి, 20 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి డివిజన్ గోపనపల్లి పై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ మరియు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ లోగల గోపన్ పల్లి తాండ లో సుమారు రూ.28 కోట్ల వ్యయంతో వై ఆకారంలో నిర్మించిన %=ఒదీ% రేడియేల్ రహదారి పై ఓవర్ ను గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తదితర డివిజన్ ల కార్పొరేటర్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వేద పండితులచే నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం రిబ్బన్ కట్ చేసి పై ఓవర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సుమారు రూ.28 కోట్ల వ్యయంతో వై ఆకారంలో నిర్మించిన పై ఓవర్ గచ్చిబౌలికి వెళ్లే ఐటీ ఉద్యోగులతో పాటు గోపన్?పల్లి, తెల్లాపూర్, నల్లగండ్ల, కొల్లూరు వాసుల ట్రాఫిక్? కష్టాలు తీరనున్నాయి అని అన్నారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో పీవీరావ్ నిర్మాణ సంస్థ ఈ వంతెన నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు. వై ఆకారంలో ఒకవైపు వెళ్లేందుకు మాత్రమే వీలుండే విధంగా ఈ వంతెన నిర్మాణం చేపట్టారని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి రివర్ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నామని వివరించారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంను అభివృద్ధి పథం లో నిలుపుతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ ల గౌరవ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజు, నయీమ్, రవీందర్, సురేష్, వినయ్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగిళ్ల గ్రామంలో ముండ్ల పొదలలో అక్రమ విద్యుత్ ట్రాన్స్ ఫార్మ్ బుడ్లు



మాడ్గుల జులై 20 (నిజం చెపుతాం): మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామంలో విధ్యుత్ అధికారులు అక్రమాలకు పాల్పడి అనుమతులు లేని సింగల్ పేస్ ట్రాన్స్ఫర్మర్ బుడ్డిలను లక్షల రూపాయలు అక్రమంగా దండు కొని కనెక్షన్ ఇచ్చారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వివరలోకి వెళితే ఈ నెల 17 న విద్యుత్ విజిలెన్స్ అధికారులు నాగిళ్ళ గ్రామానికి వస్తుంద్రని ముందస్తు సమాచారంతో కొందరు విద్యుత్ అధికారులు వారి అక్రమాలు బట్టబయలు అవుతుందని ముందస్తు ఓ కోళ్ల షెడ్డు,మామిడి తోటలో ఉన్న రెండు సింగల్ పేస్ ట్రాన్స్ఫర్మర్ బుడ్డిలను నాగిళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఓ ముండ్ల పోదల్లో భద్రపరిచారు.మూడు రోజులు గడుస్తున్నా ట్రాన్స్ఫర్మర్ బుడ్డీలు అక్కేడే ఉండడంతో గ్రామస్థులకు అనుమానం వచ్చి ఇరుగు పొరుగు వారు ఎవరు దాచారు ఇక్కడ అని ఆరా తియ్యగా విద్యుత్ అధికారుల బండారం బట్టబయలైంది.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదే పదే విద్యుత్ అధికారుల తీరు పై మండిపడుతున్న కుక్క తోకకు రాయి కడితే చక్కగా అవుతుందా అన్నట్లు కొందరు విద్యుత్ అధికారులు విద్యుత్ ను పక్క దారి పట్టిస్తు కాసుల పండుగ చేసుంటున్నరానే దానికి నిదర్శనం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది.ఇవే కాకుండ మరెన్నో చేసారని వారిపై గ్రామంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా విధ్యుత్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమలకు పాల్పడి విద్యుత్తును పక్క దారి పట్టించి అక్రమ కనెక్షన్ లు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసి తీరుతాం

**- ప్రజా పాలనను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు గగ్గోలు.**

**- ఐటీ, భారీ పరిశ్రమల శాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.**



మహేశ్వరం, జూలై 20 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వందకు వందశాతం అమలు చేసి తీరుతామని ఐటి, భారీ పరిశ్రమల శాఖా, జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేటలో 38 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 7న ప్రభుత్వ ఏర్పాటు చేసి డిసెంబర్ 9 నాడే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద ప్రజలకు ఉచిత వైద్యం, ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల నుండి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం, కుటుంబానికి 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతులకు రుణమాఫీ కార్యక్రమాన్ని ఆగస్టు 15 తారీకు వరకు 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీని చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ముందు వరుసలో ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీల నాయకులు గగ్గోలు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో చేసింది కొంచెం ప్రచారం బారెడంతా అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల కోడ్ ఉన్నందున అనుకున్నంత పనులు జరగలేదని ఆయన అన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, పిసిసి సభ్యుడు దీప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆషాడ మాస బోనాల జాతర ఘట్టం...




గండిపేట్, జూలై 20 (నిజం చెపుతాం): ఆషాడ మాస బోనాల జాతరలో భాగంగా లంగర్ హౌస్ లోని శ్రీ బుజిలి మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో భాగంగా రెండవ రోజు ఘట్టం ఊరేగింపు కొనసాగింది. శనివారం ఘట్టం ఊరేగింపులో భాగంగా గడ్డి కిరణ్ కుటుంబ సభ్యులు కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఘట్టం ఊరేగింపులో బుజిలి మహంకాళి చైర్మన్ భోగే పరమేష్, కన్వీనర్ గురజాల అరవింద్, బస్తీ పెద్దలు గడ్డి మల్లేష్, బిజెపి హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి మజ్జి పూర్ణచంద్రరావు, బిజెపి లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు గోపిరెడ్డి నాగేందర్ ప్రకాష్ రెడ్డి, ఉప్పరి పాండు, కుమార్, వినోద్ గౌడ్, ఆమంచి శ్రీకాంత్, సంతోష్ తదితరులు అమ్మవారికి పూజలు నిర్వహించిన వారిలో ఉన్నారు.

## మాజీ సర్పంచ్ ముత్తమ్మ భర్త అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జూలై 20 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండలం సుభాన్ పూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ముత్తమ్మ భర్త ముత్తయ్య స్వర్గస్థులైన విషయం తెలిసి మృతుడి స్వగ్రామం చేసురుకొని ముత్తయ్య అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడసానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుత్తి పద్మా పాండు, పోచారం భాస్కర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగ్స్ నోట్ పుస్తకాలు అందజేత



మాడ్గుల 20 జులై ( నిజం చెపుతాం): కేశ్య నాయక్ ఫౌండేషన్ ద్వారా బ్యాగ్స్,నోటు పుస్తకాలు ఫౌండర్ సూర్య నాయక్ పల్లె తాండ, ఆర్కపల్లి,సుద్దపల్లి,ఆసిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలల వంద మంది విద్యార్థిని,విద్యార్థులకు శనివారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందంతో కలిసి అందజేశారు. అనంతరం సూర్య నాయక్ మాట్లాడుతు చదువు ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కే నాను నాయక్,వి హున్యా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశికల,ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## జయరాజ్ అన్న త్వరగా కోలుకోవాలి

**- గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షుడు సి ఎల్ యాదగిరి.**



మహేశ్వరం, జూలై 20 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రజా వాగ్గేయకారుడు పకృతి కవి, సింగరేణి కార్మికుల ముందు బిడ్డ జయరాజన్న త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షుడు సి ఎల్ యాదగిరి అన్నారు. జయరాజ్ గుండెపోటుకు గురయ్యారని తెలిసి వెంటనే కుటుంబసభ్యులు ఆయనను నిమ్స్ హాస్పటల్ పంజాగుట్ట హైదరాబాద్ లో చేర్పించారనీ అన్నారు. ఐసియులో డాక్టర్లు జయరాజాన్నకు చికిత్స అందిస్తు న్నారననిచెప్పారు.జయరాజ్ అన్న ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తి వివారాలు తెలియవలసి ఉందని తెలిపారు. జయరాజన్న త్వరగా కోలుకొని మంచి ఆరోగ్య వంతంగా తిరిగి ఇంటికి రావాలెన ని ఆ పకృతి దేవతలను వేడుకుం టున్నామని ఆయన తెలిపారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



మహేశ్వరం, జూలై 20 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేటలో 38 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఆయనకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.

## సూర్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకి అన్నదానం



శేరిలింగంపల్లి, 20 జులై ( నిజాం చెపుతాం ):- సూర్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు.బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ లో చాలామంది పేదవాళ్లు ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు,ఈ క్యాన్సర్ హాస్పటల్లో చాలా పేదవాళ్లు కూడా ఉంటారని ఆలోచించి సూర్య హెల్పింగ్ హాండ్స్ వారు వారి కడుపు నింపాలని ఈ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వందమందికి పైగా కడుపు నింపిన సూర్య హెల్పింగ్ హాండ్స్ వారికి సంతోషం వ్యక్తం చేశారు.

## తొలివిడతలో 18 కోట్ల 64 లక్షలు రుణమాఫీ

**? మండలంలో 3545 మంది రైతులకు రుణమాఫీ**

**? ఆందోళన చెందకుండా సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించండి**

**? మండల వ్యవసాయాధికారి తులసి**



చేవెళ్ల, జూలై 20 (నిజం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా లక్ష లోపు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేయగా, చేవెళ్ల మండలంలోని ఆలూర్, చేవెళ్ల, దేవుని ఎర్రవల్లి, గుండాల, ఖానాపూర్ క్లస్టర్ పరిధిలోని 3545 మంది రైతులకు 18 కోట్ల 64 లక్షలు రుణమాఫీ అయినట్లు చేవెళ్ల మండల వ్యవసాయాధికారి తులసి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. లక్ష లోపు రుణమాఫీ కాని రైతులు ఉంటే ఆందోళన చెందకుండా, ఎవరికైనా రైతులకు సందేహాలున్నా ఆధార్ కార్డ్ తీసుకొని ఆ క్లస్టర్ పరిధిలోని ఏఈవోని గాని, మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం సొసైటీ బ్యాంకులకు సంబంధించి ప్రతి సొసైటీకి ఒక నోడల్ అధికారిని నియమించిందని, సొసైటీలలో రుణాలు తీసుకున్న రైతులకు ఎమైనా సందేహాలుంటే నోడల్ అధికారిని సంప్రదించాలని తెలిపారు. రుణమాఫీ రైతులకు గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు

## చారిత్రాత్మక నిర్ణయంతో రైతు కళ్లలో ఆనందం



చేవెళ్ల, జూలై 20 (నిజం న్యూస్) : రైతు దేశానికి వెన్నెముక, ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణ విముక్తి కల్పించి, చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, దీంతో రైతు కళ్లలో ఆనందం వెల్లివిరిస్తుందని కాంగ్రెస్ నాయకులు, ముడిమ్యాల పీఎసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఏటేటా పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి. పంట పెట్టుబడులకు అప్పులే తప్ప, వేరే మార్గం కనిపించడం లేదు. కాలం కలిసి వస్తే తప్ప దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదు. పంట ఉత్పత్తుల ధరలు కూడా పెరగడం లేదు. ఇలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, రుణమాఫీ చాలా ఊరటనిచ్చిందని రైతులు పేర్కొంటున్నారని తెలిపారు. లక్ష రూపాయల రుణమాఫీ ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు, అసలు జరగదు అని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే, ఈనాటి మన సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో లక్ష రూపాయలు చేసి, మరో రెండు దఫాలలో ఆగస్టు15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని విప్లవాత్మక నిర్ణయం తీసుకుని అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని చెప్పుకొచ్చారు. గతంలో ఏకకాలంలో రుణమాఫీ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన రోజులను గుర్తు చేసుకుంటూ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రుణమాఫీ చేయడం చూస్తుంటే తెలంగాణ రాష్ట్రానికి మరో రాజశేఖర్ రెడ్డి వచ్చినట్లు రైతులు సంబురాలు చేసుకుంటున్నారని వారు అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేలా చూస్తుందని తెలిపారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 వ రోజు నిర్విరామంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు.**



కల్వకుర్తి వెల్దండ జులై 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలకోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం సేలు రెండవ 2వ రోజు కూడా నిర్విరామంగా కొనసాగుతున్నాయి.నియోజకవర్గ నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొనిప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ఈనెల (జూలై) 27 వరకు కొనగనున్నాయి.కావున ప్రతి ఒక్కరు ఈ సేవలు వినియోగించుకోవాలని కోరుతూ స్థలం :- వెల్దండ ఎ.వి.ఆర్ ఫంక్షన్ హాల, యన్నం హాస్పిటల్ ప్రక్కన, వెల్దండ కల్వకుర్తి మెయిన్ రోడ్.ఈనెల (జూలై) 27 వరకు ఉదయం 09:00 గం.ల నుండి 01:00 గం.ల వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు కొనసాగుతాయి.

## జామియా మస్జీద్ స్థలం ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నిజం న్యూస్ రేవల్లి మండలం జులై 20 రేవల్లి మండల కేంద్రంలో జామియా మస్జిద్ స్థలం ఏర్పాటు కోసం శనివారం, వనపర్తి ఎంఎల్ఏ గౌ. శ్రీ తూడి మేఘారెడ్డి గారు రూ. 1,50,000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా రేవల్లి ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఎంఎల్ఏ గారికి ధన్యవాదములు తెలిపారుఈ కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, సత్యశీలరెడ్డి,జామియా మాస్జీద్ కమిటీ అధ్యక్షులు షఫీ అహ్మద్ గారు, యమ్ డి ఖాదర్ పాషా, యమ్ డి, అజీమ్ పాషా, సలీం, షాబుద్దీన్, మహబూబ్, హబీబ్, తదితరులు, పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 20( నిజం చెపుతాం న్యూస్) శాఖ అధికారులు పై నుంచి కింది స్థాయి దాకా అధికారులు కరువయ్యారువిద్యుత్ శాఖ అధికారులు కరువుజిల్లా నిజామాబాద్ వర్ని మండలం లోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ భూములలో చెయ్యి లేపితే తగిలే విధంగా విద్యుత్ వైర్లు ఉన్నాయి విద్యుత్ స్తంభాల నుండి తీగలు కిందికి వాలిపోయి ఉండడంలో రైతులు వ్యవసాయ పనులు చేసుకోవాలన్న ఎప్పుడు ఏం జరుగుతుందో అని వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు,మాలుమూల ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు అధికారులు పట్టించుకునే నాథుడు కరువయ్యారువిద్యుత్ శాఖ అధికారులు పై స్థాయి అధికారులు కరువయ్యారు విద్యుత్ స్తంభాలకు తీగలు వేలాడుతూ ఉండడంతో రైతులు ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మరొకవైపు పైనుంచి కింద స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదువిద్యుత్ శాఖ అధికారులను వివరణ కోరగా మాకు ఎటువంటి సంబంధం లేదు అన్నట్టుగా వివరించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని రైతులు విన్నమిస్తున్నారు

## గ్రీన్ ఇండియా మిషన్ " లో భాగంగా మొక్కలు నాటిన - శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బృందం

**- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.**




కల్వకుర్తి పట్టణం జులై 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో " గ్రీన్ ఇండియా మిషన్ " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాఠశాల పరిసరాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ ప్రజలకు చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో కల్వకుర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జోన్ ఎ.జి.యం భాస్కర్ రెడ్డి, అకాడమిక్ కో - ఆర్డినేటర్ మధు, ప్రిన్సిపాల్ అహ్మద్, అకాడమిక్ డీన్ భాస్కర్ చారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ప్లేట్ల పంపిణీ చేసిన బిజెపి నాయకులు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 20 (నిజం చెపుతాం న్యూస్)బీర్కూర్ మండలంలోని కిస్టాపూర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కిష్టాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది అలాగే అంగన్వాడి కేంద్రంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది కేంద్ర ప్రభుత్వం నుంచి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జ్ లింగాపురం రవి బీర్కూర్ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్ మండల యువ మోర్చా అధ్యక్షుడు వినేష్ సహదేవ్ సాయి రెడ్డి పటేల్ రాజు నవీన్ సందీప్ నాని తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



కల్వకుర్తి అమనగల్ మండలం జులై 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం అయన ఆమనగల్లు మండలం పరిధిలోని మేడిగడ్డ తండా గేటు సమీపంలో ఉన్న వెంచర్ ప్రాంతంలో సీఐ ప్రమోద్ కుమార్,ఎంపీడీవో మాధురి, ఎస్సై వెంకటేష్,ఫారెస్ట్ అధికారి దేవేందర్ తో కలిసి మొక్కలునాటారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని, అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కాలుష్యం వల్ల కలిగే పరిణామాలు, ఇటీవల కరోనా ఉదంతం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. మొక్కలు నాటే బాధ్యత ఒక్క ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ మొక్కలు నాటాలనికోరారు. ప్రత్యేకించి రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ సంవత్సరం 66 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ,మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్క సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరువైపులా అన్నిచోట్ల మొక్కలు నాటాలని కోరారు.వనమహోత్సవంలక్ష్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, మాజీ ఎంపీ పీఅనిత విజయ్, ఆమనగల్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసుపుల మానయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్,కృష్ణా నాయక్,కాలేమల్లయ్య,పర్వతాలు,రాఘవేందర్,ఎంగలి ప్రసాద్,ఖాదర్,శ్రీనివాస్ రెడ్డి,మైసయ్య,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ యూత్ సభ్యులకు ఘనంగా సన్మానం

- పాఠశాలలో శ్రమదానం చేయడం చాలా గొప్ప విషయం
- భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలి
- పాఠశాలలో మిగిలిన పనులను సొంత ఖర్చులతో శుభ్రం చేయిస్తాం
- వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



వనపర్తి బ్యూరో జూలై 20 పెద్ది గారి రంజిత్ కుమార్ ( నిజం చెపుతాం )న్యూస్ పెబ్బేరు మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాల చెంచువాడలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించినటువంటి శ్రీరామ్ యూత్ సభ్యులను వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో శ్రమదానం అనే పదాన్ని అందరూ మర్చిపోయారని,స్వచ్ఛందంగా పాఠశాలలో వచ్చి శ్రమదానం చేయడం చాలా గొప్ప విషయం అని, శ్రీరామ్ యూత్ సభ్యులు భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు.యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని యువత పడ దోవ పట్టకుండా మంచి మార్గంలో పయనించాలని,పెబ్బేరులో శ్రీరామ్ యూత్ ఉన్నటువంటి యువకులకు ఆదర్శమని కొనియాడారు. పాఠశాలలో మిగిలిన పనులను తన సొంత ఖర్చులతో శుభ్రం చేయిస్తానని అక్కి శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.చిన్నరాములు,కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,రంజిత్ కుమార్ జిల్లా మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు,జగదీశ్వర్ రెడ్డి,శ్రీరామ్ యూత్ సభ్యులు గోనెల శ్రీకాంత్, గోనెల మూర్తి,సురేష్,పరమేష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జులై 20 నిజం చెపుతాం ) నారాయణఖేడ్ పత్యానంలో గా ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసన సభ్యులు లి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డిలి .శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ ఒక మంచి కార్యక్రమం అని గత ప్రభుత్వం లో దీనిని మరుగున పడేసారని ఇప్పుడు మన ప్రభుత్వం లో మంత్రివర్యులు శ్రీధర్ బాబు బాధ్యతలు తీసుకున్నాక దీని పై ప్రత్యక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు... నేను కూడా మంత్రు తో నియోజకవర్గంలో %ఐ×% కాలేజ్ తో పాటు దంట్లోనే ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ కోర్స్ కావాలని అడగడం జరిగిందని అన్నారు..దానికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు ..అధికారులకు నా సలహా ఏంటంటే ఇన్నోవేషన్స్ ని గుర్తించడమే కాకుండా ఇంట్రెస్ట్ ఉన్న యువతి యువకులకు వాటిని ప్రోత్సహించే విధంగా లోన్లు కానీ , సపోర్ట్ కానీ అందించే విధంగా చూడాలని కోరారు నా వంతు సహాయం ఏది కావాలన్న సిద్ధంగా ఉన్నన్ని అన్నారు..అనంతరం ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ఆవిష్కరించారునియోజకవర్గనికి చెందిన పరిశోధన చేసినటువంటి యువకులకు సన్మానించారు మరియు వారితో సమావేశం ఏర్పాటు చేసి వారి పరిశోధన వివరాలు వాటికి కావాల్సిన సహాయం పై చర్చించారు.కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ ,వైస్ చైర్మన్ శంకర్ సెట్ ,ఐ సి జిల్లా ఇంచార్జ్ సాయి శ్రీజ , మండల నాయకులు రమేష్ చౌహన్ ,దీపక్ రెడ్డి , పండరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ మహా ధర్నాలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 20, (నిజం న్యూస్)బిజెవైమ్ "నిరుద్యోగ మహాధర్న" కార్యక్రమానికి మద్దతుగా ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరైన మేడ్చల్ అసెంబ్లీ బిజెపి నాయకులు కార్యకర్తలు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు,తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి పెద్ద ఎత్తున ఉన్న నిరుద్యోగ యువతను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల తరువాత ఆయా హామీల అమలుపై ప్రశ్నించిన నిరుద్యోగ యువతను అవహేళన చేస్తూ నిర్బంధాలకు గురిచేస్తూ ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేని విధంగా విచక్షణా రహితంగా పోలీసు లాఠీలను జులిపిస్తు దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా భారతీయ జనతా యువ మోర్చా చేస్తున్న మహా ధర్నా.ఎన్నికల ఏడాది 2023 మే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలైన ఎన్నికల కన్నా ముందు గత పాలకుడు చేసిన తప్పులైన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు 1:100 చొప్పున పెంచుతామని ఇచ్చిన హామీని విస్మరించి నేడు మళ్ళీ అదే 1:50 అంటూ కుంటి సాకులు చెప్తున్నారుగ్రూపు 2 ఉద్యోగాల సంఖ్యను 783 నుండి 2000 లకు పెంచాలిగ్రూపు 3 ఉద్యోగాలను 1365 నుండి 3000 లకు పెంచాలి..రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతిని చెల్లించాలి (ఇప్పటికే బిజెపి శివసేన ల ప్రభుత్వం లాడ్లి బెహన్ యోజన కింద అమ్మాయిలకు నిరుద్యోగ భృతిని చెల్లిస్తుంది ఈ నెల నుండి అర్హులైన నిరుద్యోగుల యువకులకు 5500 కోట్లతో లాడ్లి బాయ్ యోజన కింద భృతిని చెల్లించబోతున్నారు..)ప్రతి సంవత్సరం జూన్ 2 న జాబ్ కాలెండర్ ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన డొల్ల హామీ అమలు లేదు..తెలంగాణలోని విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేసి,రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పిస్తామని చెప్పిన హామీ గాలికి వదిలేసినారు..ఈ విధంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు కానీ నిరుద్యోగ యువతను సమిదలుగా చేసి వారిని తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి ఉపయోగ పడ్డ ఆనాటి రాజకీయ నిరుద్యోగులు బల్మూరి వెంకట్,తీన్మార్ మల్లన్న లకు ఎమ్మెల్సీలుగా లక్షల రూపాయలు వేతనం అధికార దర్పాలు పొందుతున్నారు,మరొక నాయకుడు కోదండరాం గారు గవర్నర్ కోటాలో ఎమెల్సి పదవి కొరకు నేడు పెదవులు మూసుకొని కూర్చోవడం దుర్మార్గం అని అన్నారు

## అమ్మ అద్దర్శ్ కమిటీ సమావేశం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 20 (నిజం న్యూస్)రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ మండలం నారాయణపేట లో తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి మణెమ్మ మరియు ఎ ా ం · ం శ ా ల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి భారతి మరియు తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొన్నారు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి మణెమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని పాఠశాలకు సక్రమంగా పంపించాలని పాఠశాలలో విద్యార్థులకు డ్యూయల్ డెక్స్ నోట్ పుస్తకాలు రెండు జతల దుస్తులు మరియు రుచికరమైనటువంటి భోజనము ఉంటుందని తెలియజేయడం జరిగిందిపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పి భారతి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల కొరకు ఇంటిదగ్గర ఒక గంట సమయం కేటాయించాలని విద్యార్థులకు చదువుకోవడానికి ప్రత్యేకమైనటువంటి గదిని ఏర్పాటు చేయాలని బడిలో వారు నేర్చుకున్న సామర్థ్య సామర్థ్యాల కొరకు ఇంటింటా చదువుల పంట యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలియజేశారు విద్యార్థులను సక్రమంగా పాఠశాలకు వచ్చేటట్లు తల్లిదండ్రులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని సమావేశానికి 105 తల్లిదండ్రులు హాజరు అయినారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీమతి విజయ మధుసూదన్ రావు భాను ప్రకాష్ నిర్మల శిరీష లక్ష్మణ్ నరసింహ నరసింహులు శ్రీదేవి శశిరేఖ ప్రతాప్ మంగళ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 20 (నిజం చెపుతాం న్యూస్) కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో ముఖ్య మంత్రి సహాయ నిది కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం మొదట దరఖాస్తు చేసుకున్న 35 మందికి చెక్కులు కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిగారు పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 35 మందికి మొదటి విడతగా చెక్కులు వచ్చాయని అన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుండి, ముఖ్య మంత్రి సహాయ నిధి నిండి డబ్బులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇక పై వచ్చే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండలాల వారీగా వచ్చి మండల కేంద్రాల్లో ఇస్తామని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య




నా రా య ం ణ ఖే డ్ నిజాంపేట్ ప్రతినిధి జులై 20(నిజం చెపుతాం):-నిజాంపేట్ మండలం నిజాంపేట్ గ్రామంలో గల జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి తండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని సమగ్ర శిక్ష సిఎంఓ వెంకటేశం అన్నారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలు నోట్ పుస్తకాలు ఉచితంగా అందిస్తామని చెప్పారు సమావేశంలో ఎస్టీయు జిల్ల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలో విద్యార్థుల తల్లిదండ్రుల సమేవేశం

**- ప్రతి విద్యార్థికి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి**



(నిజం న్యూస్ జూలై 20 ఆకాష్ జుక్కల్ ) కామారెడ్డి జిల్లా : మద్నూర్ మండలంలోని అంతపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున పిల్లల యొక్క తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి విద్యార్థిని ప్రభుత్వ బడులోనే చేర్పించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తమ కు కావలసిన పుస్తకాలు , దుస్తులు , మధ్యన భోజనం ఏర్పాటు చేస్తుందని , ప్రభుత్వ బడుల్లో పత్రి ఒక్క ఉపాధ్యాయుడు ఉన్నత విద్యలు చదువుకొని మీ యొక్కపిల్లకు విద్య బోధన చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యుడు యాదవ్ , ఉపాధ్యాయుడు అభిలాశ్ ,పాఠశాల ఛైర్మెన్ లక్ష్మీ బాయి ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గా సభవత్ రమేష్ నాయక్ నామినేషన్



కల్వకుర్తి వెల్దండ జులై 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవికి సభావత్ రమేష్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.వెల్దండ మండల పరిధిలోని పలుగు తండా కు చెందిన రమేష్ నాయక్ 2013 నుంచి 11సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు.ప్రస్తుతం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఉన్నారు.యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనేక పోరాటాలు చేశారు. ఆగస్టులో జరిగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచారు.